


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 23 | మంగళవారం 2 - 9 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 23 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 2 TUESDAY SEPTEMBER 2025 PAGES : 8 Rs :2-00


# అసెంబ్లీకి రండి... తేల్చుకుందాం



- వైసీపీకి చంద్రబాబు ఓపెన్ ఛాలెంజ్
- రాజంపేట పర్యటనలో సీఎం చంద్రబాబు పెన్షన్ల పంపిణీ
- దమ్ముంటే అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొనాలని వైసీపీకి సవాల్
- బాబాయ్ హత్య, కోడికత్తి డ్రామాలపై చర్చకు తాను సిద్ధమన్న సీఎం
- అప్పులతో సంక్షేమం చేస్తే చిప్పే మిగులుతుందని పాత ప్రభుత్వంపై విమర్శ
- రాయలసీమను రతనాల సీమగా మార్చి చూపిస్తానని హామీ
- గత సర్కారులో అనర్హులకు పింఛన్లు ఇచ్చారని ఆరోపణ



అమరావతి: ఎన్నికల ముందు 'సిద్ధం సిద్ధం' అని నినాదాలు చేసిన వారికి నేను సూటిగా సవాల్ విసురుతున్నాను. దమ్ముంటే అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో, ఎవరిది అభివృద్ధో తేల్చుకుందాం" అంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు వైసీపీకి బహిరంగ సవాల్ విసిరారు. రాజంపేట నియోజకవర్గంలోని బోయనపల్లిలో సోమవారం జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ, గత ఐదేళ్ల పాలనపై చర్చకు తాను సిద్ధంగా ఉన్నానని, వైసీపీ నేతలు సిద్ధమేనా అని ప్రశ్నించారు. ఈ సవాల్ ప్రస్తుతం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది.

**అసెంబ్లీకి రండి.. తేల్చుకుందాం**

గత ప్రభుత్వ హయాంలో జరిగిన ప్రతి అంశంపైనా చర్చకు సిద్ధమని చంద్రబాబు స్పష్టం చేశారు. "బాబాయ్ హత్యపై చర్చిద్దాం రండి. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికల గురించి మాట్లాడుకుందాం. దళిత డ్రైవర్‌ను హత్య చేసి డోర్ డెలివరీ చేసిన ఘటనపై సమాధానం చెప్పాలి. కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై కూడా చర్చకు నేను సిద్ధం. వైసీపీ అడిగే ప్రతి ప్రశ్నకు సమాధానం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను, మరి చర్చించడానికి వైసీపీ సిద్ధమా?" అంటూ చంద్రబాబు తీవ్ర స్వరంతో నిలదీశారు. తనపై క్లెమోర్ మైన్లతో దాడి చేసినా చలించలేదని, తాను డ్రామాలు ఆడే వ్యక్తిని కాదని ఆయన అన్నారు.

**పెన్షన్ల పంపిణీలో అక్రమాలపై విమర్శలు**

అంతకుముందు, ముఖ్యమంత్రి నేరుగా బోయనపల్లి గ్రామంలోని యడవల్లి సుమిత్రమ్మ ఇంటికి వెళ్లి ఆమెకు పెన్షన్ అందించారు. ఆమె ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదని, అది ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. "తెలుగు వారికి పెన్షన్లను పరిచయం చేసింది ఎన్టీఆర్. ఆయన రూ. 30తో ప్రారంభిస్తే, మేం ఇప్పుడు రూ. 4000 ఇస్తున్నాం. దివ్యాంగులకు 12 రెట్లు పెంచింది టీడీపీ ప్రభుత్వమే" అని గుర్తుచేశారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వం అవయవాలన్నీ సక్రమంగా ఉన్న తమ పార్టీ కార్యకర్తలకు కూడా దివ్యాంగుల పెన్షన్ ఇచ్చిందని, ఇలాంటి అనర్హులను ప్రజలే నిలదీయాలని పిలుపునిచ్చారు. అర్హులైన పేదలకే ప్రభుత్వ సంపద అందాలని ఆయన అభిప్రాయపడ్డారు.

**సంపద సృష్టితోనే సంక్షేమం**

రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై మాట్లాడుతూ, "అప్పు చేసి పప్పు కూడు తింటే చివరికి చిప్పే మిగులుతుంది. అప్పులు చేసి బాగుపడ్డ వారు ఎవరూ లేరు" అంటూ గత ప్రభుత్వ ఆర్థిక విధానాలను చంద్రబాబు తీవ్రంగా విమర్శించారు. ఆదాయాన్ని పెంచి, ఆ సంపదను పేదలకు సంక్షేమం రూపంలో అందించడమే తన విధానమని పునరుద్ఘాటించారు. "నేను ఐటీ, హైటెక్ సిటీ అంటే ఎగతాళి చేశారు. కానీ ఇవాళ ప్రపంచవ్యాప్తంగా తెలుగు వారు ఉన్నతస్థాయిలో ఉన్నారంటే అందుకు ఐటీనే కారణం. డ్వాక్రా సంఘాలు పెట్టి మహిళలను ఆర్థికంగా నిలబెట్టాం. మేం చేసిన మంచిని ప్రజలు గుర్తుంచుకోవాలి" అని ఆయన కోరారు.

**రాయలసీమకు రత్నాల హారం**

రాయలసీమ అభివృద్ధికి తన ప్రభుత్వం కట్టుబడి ఉందని చంద్రబాబు హామీ ఇచ్చారు. "రాయలసీమను రతనాల సీమగా మార్చడమే నా లక్ష్యం. సీమకు నీళ్లిచ్చిన ఘనత ఎన్టీఆర్‌ది. ఆయన స్ఫూర్తితో రాయలసీమలో కరవును శాశ్వతంగా దూరం చేస్తాం. నిన్ననే కుప్పానికి నీళ్లు తీసుకెళ్లాను, భవిష్యత్తులో రాజంపేట, కోడూరుకు కూడా సాగునీరు అందిస్తాం" అని భరోసా ఇచ్చారు. కరవు జిల్లా అయిన అనంతపురానికి కియా పరిశ్రమను తీసుకొచ్చి ఆ ప్రాంత రూపురేఖలు మార్చామని, అదే తరహాలో రాయలసీమకు పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొస్తామని తెలిపారు. ఆడబిడ్డల జోలికి వస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. తన బలం, బలగం ప్రజలేనని, వారి సహకారంతో రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడిపిస్తానని చంద్రబాబు పేర్కొన్నారు.


# ప్రజలను మోసం చేసేవాళ్లే గొప్ప లీడర్లు: నితిన్ గడ్కరీ



న్యూఢిల్లీ : కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ మరోసారి రాజకీయాలపై తనదైన శైలిలో సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రజలను మోసం చేసేవారినే గొప్ప నాయకులుగా పరిగణిస్తారని, తాను పనిచేసే రంగంలో మనస్ఫూర్తిగా నిజం మాట్లాడటం నిషిద్ధమని అన్నారు. నిర్మొహమాటంగా మాట్లాడతారనే పేరున్న గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. వివరాల్లోకి వెళితే, నాగ్‌పూర్‌లో 'అఖిల భారత మహానుభావ పరిషత్తు' నిర్వహించిన ఒక కార్యక్రమంలో నితిన్ గడ్కరీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, జీవితంలో విజయం సాధించడానికి అడ్డదారులను ఎంచుకోవద్దని ప్రజలకు సూచించారు. "ఏదైనా సాధించడానికి ఒక షార్ట్ కట్ ఉంటుంది. కానీ, మీరు షార్ట్ కట్ వాడితే, అది మిమ్మల్ని షార్ట్‌గా కట్ చేస్తుంది. అందుకే నిజాయతీ, విశ్వసనీయత వంటి విలువలను పాటించాలి" అని ఆయన హితవు పలికారు. సమాజంలో నిజం, అంకితభావం వంటి విలువలు దీర్ఘకాలిక విజయాన్ని అందిస్తాయని గడ్కరీ పేర్కొన్నారు. అంతిమంగా నిజమే గెలుస్తుందని భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పిన మాటలను ఆయన గుర్తుచేశారు. ఈ క్రమంలోనే ఆయన రాజకీయాలపై తన మార్క్ సెటైర్లు వేశారు. గడ్కరీ ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ఇదే మొదటిసారి కాదు. గతంలో కూడా ప్రభుత్వ నిర్ణయాలపై కోర్టులను ఆశ్రయించడం వల్లే పరిపాలనలో క్రమశిక్షణ పెరుగుతోందని అన్నారు. మంత్రులు చేయలేని పనులను న్యాయస్థానాలు చేయిస్తాయని అభిప్రాయపడ్డారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా మంచి పనులు చేసే నేతలకు గౌరవం, చెడు పనులు చేసేవారికి శిక్షలు ఉండవని గతంలో ఆయన చేసిన వ్యాఖ్యలు కూడా వైరల్ అయిన విషయం తెలిసిందే.

# ఈసీ, రాజకీయ పార్టీల మధ్య విభేదాలు...

## సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు



న్యూఢిల్లీ : బీహార్ ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై దాఖలైన పిటిషన్ల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఓటర్ల జాబితాలో మార్పులు, చేర్పుల కోసం నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ వరకు అవకాశం ఉంటుందని ఎన్నికల సంఘం (ఈసీ) కోర్టుకు స్పష్టం చేసింది. దీంతో సెప్టెంబర్ 1తో ముగిసిన గడువుపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేలిపోయింది. బీహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో, ఎన్నికల సంఘం ఆగస్టు 1న ఓటర్ల ముసాయిదా జాబితాను విడుదల చేసింది. దీనిపై అభ్యంతరాలు తెలిపేందుకు సెప్టెంబర్ 1ని తుది గడువుగా నిర్ణయించింది. ఈ గడువును పొడిగించాలని కోరుతూ కొందరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌పై ఈరోజు విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఎన్నికల సంఘం తన వైఖరిని తెలియజేసింది. అభ్యంతరాలను సెప్టెంబర్ 30 తర్వాత కూడా స్వీకరిస్తామని, నామినేషన్ల ప్రక్రియ ముగిసేంత వరకు సవరణలు కొనసాగుతాయని సుప్రీంకోర్టుకు హామీ ఇచ్చింది. ఈసీ వివరణ అనంతరం, సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్య ఇలాంటి విభేదాలు తలెత్తడం దురదృష్టకరమని అభిప్రాయపడింది. అదే సమయంలో, ఓటర్ల జాబితాలో ఫిర్యాదులు చేయడంపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను నియమించాలని బీహార్ లీగల్ సర్వే అథారిటీని ఆదేశించింది. కాగా, ఈసీ విడుదల చేసిన ముసాయిదా జాబితా నుంచి సుమారు 65 లక్షల మంది ఓటర్ల పేర్లను తొలగించడం, పౌరసత్వంపై అనుమానాలున్న 3 లక్షల మందికి నోటీసులు జారీ చేయడం రాష్ట్రంలో తీవ్ర చర్చనీయాంశంగా మారిన విషయం తెలిసిందే. ఈ పరిణామాల నేపథ్యంలోనే ఈ అంశం సుప్రీంకోర్టుకు చేరింది.

# హిందువంటే రాజకీయాలు చేయడం కాదు: బీజేపీపై సిద్ధరామయ్య ఆగ్రహం



న్యూఢిల్లీ :హిందువుగా ఉండటమంటే రాజకీయాలు చేయడం, అసత్య ప్రచారాలు చేయడం కాదని కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య బీజేపీపై తీవ్రంగా విరుచుకుపడ్డారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను చూడలేని బీజేపీకి అబద్ధాలు చెప్పడం తప్ప మరేమీ తెలియదని ఆయన విమర్శించారు. మైసూరు జిల్లా వరుణ నియోజకవర్గంలోని తన స్వగ్రామమైన సిద్ధరామనహుండిలో 'పీఎం శ్రీ కర్ణాటక పబ్లిక్ స్కూల్' నూతన భవనాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాత మైసూరు దసరా ఉత్సవాలను బీజేపీ రాజకీయం చేస్తోందని సిద్ధరామయ్య ఆరోపించారు. "నేను కూడా హిందువునే. మా ఊరిలో రాముడి గుడి కట్టించాం. హిందుత్వంతో హిందువులంతా ఏకమవుతారని బీజేపీ అనుకుంటోంది. కానీ, మనిషికి మానవత్వం ముఖ్యం. దసరా విషయంలో కూడా బీజేపీ అబద్ధాలతో రాజకీయాలు చేస్తోంది" అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. రాజకీయ లబ్ధి పొందాలనే దురుద్దేశంతోనే బీజేపీ 'ధర్మస్థల ఛలో' యాత్ర చేపట్టిందని, దానివల్ల వారికి ఎలాంటి ప్రయోజనం ఉండదని ఆయన వ్యాఖ్యానించారు. "మేము సిట్ వేసినప్పుడు వ్యతిరేకించని బీజేపీ, ఇప్పుడు దానివల్ల ఏమీ రాదని తెలిసి వ్యతిరేకిస్తోంది. ఇది వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనం" అని సిద్ధరామయ్య అన్నారు. ఈ ఏడాది దసరా ఉత్సవాల ప్రారంభోత్సవంపై నెలకొన్న వివాదంపై ఆయన స్పందిస్తూ, "ప్రతిష్ఠాత్మక బుకర్ ప్రైజ్ గెలుచుకున్న రచయిత్రి భాను ముస్తాక్‌ను గౌరవించాలనే ఉద్దేశంతోనే ఆమెను ఉత్సవాలకు ఆహ్వానించాం. మన దేశం నుంచి ఈ అవార్డు ఎంతమందికి వచ్చింది? బీజేపీ రాజకీయాలు చారిత్రక దసరా ఉత్సవాలపై ఎలాంటి ప్రభావం చూపలేవు" అని ఆయన స్పష్టం చేశారు. దసరా ఒక మతానికి సంబంధించిన పండుగ కాదని, అది రాష్ట్ర పండుగ అని ముఖ్యమంత్రి తేల్చి చెప్పారు. "చాముండి కొండ హిందువుల పుణ్యక్షేత్రం కావచ్చు, కానీ దసరా హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు, బౌద్ధులు.. ఇలా అందరూ కలిసి జరుపుకునే పండుగ" అని ఆయన వివరించారు. అంతకుముందు, పాఠశాల భవనాన్ని ప్రారంభిస్తూ తన చిన్ననాటి రోజులను గుర్తుచేసుకున్న ఆయన, "నా ఊరి రుణం తీర్చుకోవాల్సిన బాధ్యత నాపై ఎప్పుడూ ఉంటుంది" అని భావోద్వేగంగా అన్నారు.

# భూకంపంతో అతలాకుతలమైన ఆఫ్ఘనిస్థాన్ కు మోదీ ఆపన్న హస్తం



న్యూఢిల్లీ : ఫ్ఘనిస్థాన్‌లో సంభవించిన ఘోర భూకంప విపత్తుపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ కష్టకాలంలో ఆఫ్ఘన్ ప్రజలకు అండగా నిలుస్తామని, అవసరమైన అన్ని రకాల మానవతా సాయం అందించేందుకు భారత్ సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు. ఈ విషాద ఘటనలో కుటుంబ సభ్యులను, ఆప్తులను కోల్పోయిన వారికి భగవంతుడు ధైర్యాన్ని ఇవ్వాలని, గాయపడిన వారు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నట్లు ప్రధాని తన సందేశంలో పేర్కొన్నారు. ఆదివారం అర్ధరాత్రి 11:47 గంటల సమయంలో ఆఫ్ఘనిస్థాన్‌ను 6.0 తీవ్రతతో భారీ భూకంపం కుదిపేసింది. ఈ ప్రకృతి విలయం కారణంగా ఇప్పటివరకు 800 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, మరో 2500 మంది తీవ్రంగా గాయపడినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ ఆఫ్ఘనిస్థాన్ వెల్లడించింది. భూకంపం ధాటికి అనేక గ్రామాల్లో ఇళ్లు నేలమట్టమయ్యాయని, శిథిలాల కింద ఇంకా చాలా మంది చిక్కుకుని ఉండవచ్చని అధికారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో, బాధితుల పరిస్థితి అత్యంత దయనీయంగా ఉందని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్ఫారీ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత తాలిబన్ ప్రభుత్వం సహాయక చర్యలను సమర్థవంతంగా నిర్వహించలేకపోతోందని ఆమె ఆరోపించారు. మానవతా సంస్థలు, అంతర్జాతీయ సమాజం వెంటనే స్పందించి బాధితులను ఆదుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# 16వేల పొదుపు సంఘాలకు గేదెలు, మేకలు, గొర్రెల యూనిట్లు



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 01: పొదుపు మహిళలను లక్షాధికారులను చేయడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. డి ఆర్ డి ఏ ద్వారా పాడి గేదెల పెంపకం యూనిట్ల అమలు తీరుపై సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. పొదుపు మహిళలకు పాడి గేదెలు ఇవ్వడం ద్వారా పాల ఉత్పత్తి పెరిగి, ఆర్థిక అభివృద్ధిలోకి పయనిస్తారని కలెక్టర్ చెప్పారు. ఈ ఆర్థిక సంవత్సరంలో 70 వేల కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 16వేల పొదుపు సంఘాలకు



గేదెలు, మేకలు, గొర్రెల యూనిట్లు స్థాపించాలన్నారు. మిగిలిన వారికి పౌల్ట్రీ, గడ్డి నాటడం వంటి తదితరమైన యూనిట్లు మంజూరు చేయాలన్నారు. డ్వాక్రా మహిళలు స్వయం ఉపాధితో లక్షాధికారులను చేయాలని ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. వీటిల్లో ప్రధానంగా 12,500 గేదెల పెంపకం యూనిట్లు స్థాపించాలన్నారు. ఈ యూనిట్ లను స్థాపించడానికి సామాజిక పెట్టుబడి నిధి, శ్రీనిధి, ఉన్నతి పథకం, బ్యాంకు లింకేజీ ద్వారా రుణ సదపాయం కల్పించాలన్నారు. శ్రీనిధి కింద ఇప్పటికే రూ.260 కోట్ల రుణాలు జిల్లాకు కేటాయించినట్లు వివరించారు. ఇప్పటివరకు 72 గేదెల యూనిట్లను లబ్ధిదారులకు అందించామన్నారు. అలాగే 25 అరకు కాఫీ సెంటర్లు జిల్లాలో ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందించాలన్నారు. మండల సమాఖ్య ద్వారా ప్రతిరోజు రెండు పర్యాయాలు సమీక్షలు నిర్వహించాలన్నారు. అద్దంకి నియోజకవర్గంలో 2,500 గేదెల యూనిట్లు, పర్చూరులో మూడువేల యూనిట్లు, చీరాలలో ఒక వెయ్యి యూనిట్లు, బాపట్లలో 1500, రేపల్లెలో 2000, వేమూరులో 2500 యూనిట్లు సమర్పించాలని లక్ష్యంతో ముందుకు వెళు_న్నామన్నారు. ప్రతిరోజు మండల స్థాయిలో నాలుగు గేదెల యూనిట్లు మంజూరు చేస్తే లక్ష్యం త్వరగా చేరుకోగలమన్నారు. డిసెంబర్ నెల చివరి నాటికి లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. క్షేత్ర, గ్రామ, మండల స్థాయి వెలుగు సిబ్బంది చిత్త శుద్ధితో పనిచేయాలని ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవడానికి కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, పశు సంవర్ధక శాఖ అధికారి డాక్టర్ వేణుగోపాల్, ఎల్ డి ఎం శివకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఎస్పీ తుషార్ డూడికి సమస్యలు విన్నవించుకున్న 57 మంది అర్జీదారులు

## చట్టపరిధిలో విచారించి అర్జీలు పరిష్కరిస్తాం



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 01: చట్ట పరిధిలో విచారించి నిర్దిష్ట గడువులోగా అర్జీలు పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఫిర్యాదీదారులకు భరోసా కల్పించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన 57 మంది అర్జీదారులు కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీల మోసాలు, ఇతర పలు సమస్యలను జిల్లా ఎస్పీకి విన్నవించుకున్నారు. ఎస్పీ ముఖాముఖీ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకొని, అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి అర్జీలను చట్ట పరిధిలో వేగవంతంగా విచారించి, నిర్ణిత గడువులోగా పరిష్కరించి బాధితులకు న్యాయం చెయ్యాలని



ఆదేశించారు. అర్జీ దారుల సమస్యను పరిష్కరించడానికి తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, పి.జి.ఆర్.ఎస్ సెల్ ఎస్.ఐ ఏ.నాగేశ్వరరావు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు

# ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలి



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 01: ప్రజల సమస్యలను నాణ్యతతో పరిష్కరించే దిశగా అధికారులు బాధ్యతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం, స్థానిక కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి పాల్గొన్నారు. ప్రజా సమస్యల వినతి పత్రాలను వారు స్వయంగా స్వీకరించి, కొన్నింటికి తక్షణమే పరిష్కార మార్గం చూపించారు. కొన్నింటిని సంబంధిత శాఖ అధికారులకు అందించి ప్రతి వినతిని నాణ్యతతో తక్షణమే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. పి జి ఆర్ ఎస్ లో వచ్చే ప్రతి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నాణ్యత చూపని అధికారులపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. వార్తాపత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై జిల్లా కలెక్టర్ స్పందించి ఆయా శాఖలకు సంబంధించిన అధికారులను ఆయన ప్రశ్నించారు. అధికారులు ఆయా వార్తల పై జిల్లా కలెక్టర్ కు వివరణ ఇచ్చారు. ప్రతి గురువారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వివిధ శాఖలకు సంబంధించిన వివిధ ప్రభుత్వ పనులపై ఐ. వి. ఆర్. ఎస్ ద్వారా సేకరించిన ప్రజాభిప్రాయ సేకరణ పై వీక్షణ సమావేశం నిర్వహిస్తారని, అందుకు సంబంధించి సంబంధిత అధికారులందరూ నివేదికలతో వీక్షణ సమావేశమునకు హాజరు కావాలని ఆయన అన్నారు.ప్రజాభిప్రాయ సేకరణలో సంతృప్తి కింద జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచే విధంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. గ్రామ,




మండల, జిల్లా స్థాయిలో ఇంటి వద్ద సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులకు పంపకుండా వాటిని తగలబెట్టి పర్యావరణాన్ని కాలుష్యం చేస్తున్నారని ఆయన అన్నారు. సేకరించిన తడి, పొడి చెత్త లను డంపింగ్ యార్డ్ లో మాత్రమే ఉంచాలని, వాటిని ఎప్పటికప్పుడు జిందాల్కు తరలించాలని ఆయన అన్నారు. చెత్తను రోడ్లకు ఇరువైపులా వేయటం, కాల్వలలో, కుంటల్లో పడవేయడం, తగులబెట్టడం వంటివి చేస్తున్న గ్రామ, మండల, జిల్లా స్థాయి అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అధికారులను హెచ్చరించారు. జిల్లాలో కౌలు రైతులకు సిసిఆర్సి కార్డులు ఇవ్వడం జరిగిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. సిసిఆర్సి కార్డులు పొందిన రైతులకు రుణాలు ఇవ్వడంలో బ్యాంకర్లు సహకరించడం లేదని ఆయన అన్నారు. అధికారులు గ్రామ,మండల, జిల్లాస్థాయిలో బ్యాంకర్ల సమావేశాలు నిర్వహించి సిసిఆర్సి కార్డు దారులకు రుణాలు మంజూరుకు తగు చర్యలు తీసుకోవాలని ఆయన డి ఎ వో లను, ఆర్డీవోలను, ఎంపిఓ లను ఆయన ఆదేశించారు. డ్రోన్ల కొనుగోలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం డ్రోన్ కార్పొరేషన్ ఏర్పాటు చేయడమైనదని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. డ్రోన్లను డ్రోన్ కార్పొరేషన్ల నుండి మాత్రమే కొనుగోలు చేయాలని, ఇతర కంపెనీల నుండి డ్రోన్లను కొనుగోలు చేయకూడదని ఆయన తెలిపారు. డ్రోన్ లు అవసరమైన ప్రభుత్వ శాఖలు వారికి కావాల్సిన డోన్ల కు సంబంధించి ప్రతిపాదనలను తయారు చేసి జిల్లా సంయుక్త కలెక్టర్ కు అందజేయాలని ఆయన తెలిపారు. డ్రోన్లను ప్రభుత్వం రాయితీపై అందజేస్తుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి సంయుక్త కలెక్టర్ జి. గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా మరియు అన్ని శాఖల జిల్లా అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ ను అందరు సద్వినియోగం చేసుకోవాలి


## జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 01: పింఛన్ లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. బాపట్ల మండలం ఈతేరు గ్రామంలో జిల్లా కలెక్టర్ సోమవారం పింఛన్లను పంపిణీ చేశారు. పింఛన్లను సిబ్బంది సక్రమంగా పంపిణీ చేస్తున్నారా లేదా అంటూ లబ్ధిదారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పింఛన్లను సకాలంలో అందిస్తున్నారా అని అడిగారు. పింఛన్ ల పంపిణీపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఇద్దరు వితంతు, వృద్ధులు, మంచం పట్టిన వారికి కలెక్టర్ చేతుల మీదుగా పింఛన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీడీ శ్రీనివాసరావు, ఆర్డీవో గ్లోరియా, తహసిల్దార్ సలీమా, పాల్గొన్నారు.




# గోవా బీచ్ మాకొద్దు- పర్యాటక కేంద్రమే మాకు ముద్దు.... శివ స్వామీ



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 01: పర్యాటక రంగాన్ని విస్తరించండి.. ఆర్థికపరమైన లాభాలను అర్జించండి అంతేకానీ మానవతా విలువలను సముచిత సాంప్రదాయ విలువలను కాలరాస్తే సహించేది లేదని ఆర్ష ధర్మాన్ని రక్షించడానికి అంకితమైన ఆధ్యాత్మిక కేంద్రమైన శ్రీ శైవ క్షేత్రము స్థాపకుడు శివ స్వామీ ప్రభుత్వానికి సూచించారు. సోమవారం జరిగిన వేలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ మానవతా విలువలను సముచిత సాంప్రదాయ విలువలను పరిరక్షించవలసిన ప్రభుత్వాలే సూర్యలంక బీచ్ లో బికినీలు వేసుకుని అర్ధనగ్నంగా విచ్చలవిడిగా తిరిగే విదంగా బాపట్లలో లో గోవాలాంటి బీచ్ ఏర్పాటుచేస్తే ఆ విషయం పై భాదను వెళ్లబుచ్చుతున్నా మని, సదర బీచ్ లో మాత్రం గోవా లాంటి బీచ్ ఏర్పాటు చేస్తే స్వామీ వ్యవస్థ తరపున ఖండిస్తామన్నారు. బీచ్ అనేది మంచి ఆహ్లాదకరమైన వాతావరణం ఉండాలి ఓ సంప్రదాయమైన మేళవింపు ఉండాలి అలానే అక్కడకు విచ్చేసిన వారికి ఓ వినోదకేంద్రంగా ఉంటె పరవాలేదుకానీ పవిత్రమైన భావపురిగా చరిత్రకలిగిన బాపట్లలో అటువంటి వాతావరణం సరికాదన్నారు, అసలు గోవా అని తలకాగానే అదేదో ఓ భయంకరమైన వాతావరణం ప్రజల్లో ఏర్పడిపోతు0దని, అటువంటి వాతావరణం సృష్టిస్తే ప్రభుత్వానికి సరైన సుచానల0దిస్తామని, వినక పోతే చట్టపరంగా ఎలా ముందుకు వెళ్ళాలో అలా వెళతామని హెచ్చరించారు.

# ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుండి మమ్మల్ని కాపాడండి



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 01: వివిధ పేర్లతో ఉన్న ప్రైవేటు ఫైనాన్స్ సంస్థల వేధింపుల నుండి శ్రామిక మహిళలను కాపాడమని కోరుకుంటూ సోమవారం స్థానిక కలక్టరేట్ లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కొందరు బాదితులు బాపట్ల జిల్లా కలెక్టర్ వెంకట మురళీ కి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలు, పట్టణాలు మరియు మురికివాడల్లో వివిధ రకముల చిన్న వ్యాపార కేంద్రాలలో గృహాలు, చిన్న చిన్న షాపులను ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు కట్టు పెట్టుకుని రుణాలు మంజూరు చేస్తున్నారు. ఒక గృహాన్ని తాకట్టు పెట్టుకుని మూడు లక్షల రూపాయలు అప్పుఇచ్చ వివిధ రకముల డాక్యుమెంటేషన్ పేరుతో లక్షన్నర వరకు వెనక్కు లాకొని బాధితుల చేతికంది0చేది మాత్రం కేవలం రూ.1,50,000 లు మాత్రమే కానీ రుణం పొందిన వారు మాత్రం మూడు లక్షల రూపాయలకు వడ్డీతో కలిపి చెల్లించవలసినదే... అదేవిదముగా ఒక షాపు తాకట్టు పెట్టి 12 లక్షల రూపాయలు రుణం పొందితే డాక్యుమెంటేషన్ పేరుతో దు లక్షల పోతాయి బాధితుని చేతికి అందేది ఏడు లక్షలు మాత్రమే కానీ రుణం పొందిన వారు మాత్రం 12 లక్షలు వడ్డీతో కలిపి చెల్లించాలి. ఈ విధంగా గ్రామీణ పట్టణ ప్రాంతాలలో శ్రమజీవులను, చిన్న వ్యాపారులను కొన్ని ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలు దోచుకు ఒటున్నాయని వారు అన్నారు. బాధితులు కట్టే డబ్బులు వడ్డీలకే జమవుతున్నాయని, మరి అసలు ఎప్పుడు తీరుస్తారని రికవరీ ఏజెంట్లు గుంపులు గుంపులుగా వచ్చి షాపుల ముందు ఇళ్ళ ముందు కూర్చొని మహిళలను వేధిస్తున్నారని, ఈ చర్యలను వెంటనే అరికట్టాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళీని బాధిత మహిళలు కోరామని, జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే తగు విచారణ జరిపించి తగున్యారం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చి సంబందిత అధికారులను విచారణ చేయవాల సినడిగా ఆదేసించారని వారు తెలిపారు. ఈ ఫైనాన్స్ సంస్థల వేధింపులు ప్రతి గ్రామంలోనూ ప్రతి మురికివాడలోనూ జరుగుతున్నాయని వీటిని అరకట్టకపోతే శ్రామిక మహిళలను ఐక్యం చేసి ఉద్యమిస్తామని హెచ్చరించారు ,డ్వాక్రా-వివిధ ఫైనాన్స్ సంస్థలు ఇచ్చిన అప్పులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయించే చర్యలకు పూనుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని ఉపముఖ్యమంత్రిని శ్రామిక మహిళలుకోరారు.

# పవన్ కళ్యాణ్ జన్మదినం ... "అక్షయ హెల్పింగ్ హాండ్స్" మెగా రక్తదాన శిబిరం



రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 01: ఆంధ్ర రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ జన్మదినంను పురస్కరించుకొని సోమవారం స్థానిక అంబేద్కర్ భవన్ నందు "అక్షయ హెల్పింగ్ హాండ్స్ వారి ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ రక్తదాన శిబిరంలో ఆంధ్రప్రదేశ్ మాల సంక్షేమ సహకార ఆర్థిక సంస్థ చైర్మన్, ఆంధ్ర రాష్ట్ర జనసేన ప్రధాన కార్యదర్శి పెద్దపూడి విజయ్ కుమార్ , బాపట్ల నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త నామన వెంకట శివన్నారాయణ కలిసి ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి స్వయముగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యురాలు జిడుగు విజయ మాధురి, కామిశెట్టి సాయిబాబు,జిడుగు రాజేష్, ప్రముఖ ఆడిటర్ చాపల సుబ్రహ్మణ్యం, విష్ణు మొలకల చంద్రమోహన్, ఆరుమళ్ళ సుజిత్, పడమటి ధర్మారావు, మరియు పవన్ కళ్యాణ్ గారి అభిమానులు,జనసైనికులు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# అంగరంగ వైభవంగా నిర్వహించిన వినాయకుని ఉత్సవాలు

రాయల్ జర్నలిజం(బాపట్ల) సెప్టెంబర్ 01: స్థానిక 17వ వార్డు, ఎస్.ఎన్.పి. అగ్రహారంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం వద్ద శ్రీ లక్ష్మి గణపతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. గత ఐదు రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు, సోమవారం ఆరవ రోజు కావటం తో స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమమునకు హాజరైన సుమారు 1700 మందికి అన్న ప్రసాదవితరణ చేసినట్లుగా కమిటీ సభ్యులు తెలిపారు. అనతరం వినాయకుని ప్రతిమ వద్ద ఉన్న రెండు లడ్డూలకు, వినాయకుని మెడలో ఉన్న లడ్డూలదండ కు వేలంపాట నిర్వహించారు. ఈ వేలంపాటలో ఒక లడ్డూను మనలి రాజ్యలక్ష్మి రూ. 35,000 కు కైవసం చేసుకోగా, రెండవ లడ్డూను కత్తుల మేఘనాథ్ రూ. 16,500 కు కైవసం చేసుకున్నారు.



వినాయకుని మెడలో ఉన్న లడ్డూల దండను మనలి చైతన్య, రూ. 10,000 కు దక్కించుకున్నారు. అనంతరం, మేళ తాళాలతో, భక్తి పాటలతో గణనాధుని నిమజ్జనానికి తరలించారు.

# మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలి

పెద్దాపురం సెప్టెంబర్ 1: మత్తు పదార్థాలకు విద్యార్థులు దూరంగా ఉండాలని పెద్దాపురం సీఐ పి.విజయ్ శంకర్ సూచించారు.సోమవారం పెద్దాపురం మండలం దివిలి కిట్స్ కళాశాల విద్యార్థులకు చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు.డ్రగ్స్, ర్యాగింగ్ ,గాంజాయి, బ్యాడ్ టచ్, గుడ్ టచ్, సైబర్ నేరాలు వాటి వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. క్రమశిక్షణతో బాగా చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. ఎక్కడైనా పాఠశాలలు కళాశాల సమీపాలలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలు జరుగుతున్నట్లు దృష్టికి వస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్దాపురం ఎస్ఐ మౌనిక, పోలీసులు సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



కాకినాడ సెప్టెంబర్ 1:అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ 106 కాకినాడ శ్రీ పద్మారామ్ ఎల్ఎంఎఫ్ క్లబ్ కాకినాడ ప్రెసిడెంట్ అలై టి.వీరభద్ర రావు అధ్యక్షతన కాకినాడ రూరల్ పనసపాడు గ్రామానికి చెందిన ఒక నిరుపేద బ్రాహ్మణ కుటుంబానికి ఒక నెలకు సరిపడా నిత్యావసర సరుకులు అందజేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 106 గవర్నర్ అలై పెంకే గోవిందరాజు,విశిష్ట అతిథిగా అలై వనుం శ్రీనివాసరావు విచ్చేసిరిగవర్నర్ మాట్లాడుతూ ఇటువంటి పేద వారిని ఆదుకోవడానికి అలయన్స్ క్లబ్ ముందు ఉంటుంది అన్నారు.ఐపిడిజి వనుం శ్రీనివాస్ రావు పేదలకు సహాయపడాలని చాలా మందికి ఉంటుంది కానీ వారికి ఏవిధంగా సహాయం చేయాలో తెలియక పోవడం వలన చాలా మంది చేయలేకపోతున్నారనిఅలాంటి వారికి అలయన్స్ క్లబ్ అండగా ఉంటుంది అని పేర్కొన్నారు. దాతలు వాణిశ్రీ,చంద్రికను కొనియాడారు క్లబ్ ప్రెసిడెంట్ వీరభద్రరావు మాట్లాడుతూ పేద కుటుంబం నకు ఆదుకోవడా నికి ఆర్థిక సహాయం చేసినఅలయన్స్ క్లబ్స్ రాజమండ్రి రీజనల్ ఛైర్పర్సన్ ఎం.వాణిశ్రీ 26 కేజీ ల రైస్ బ్యాగ్ యోగా టీచర్ చంద్రిక కిరాణా సరుకులు అందించారు అని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జెడ్సీ సుందరి డిసిఎస్ శివకుమార్ డిసిటి కిరణ్ కుమార్ నాగేంద్ర క్లబ్ వైస్ ప్రెసిడెంట్ కాకరపల్లి శ్రీనివాస్ ,కుమారి,దుర్గా ప్రసాద్ అలై.చంద్రిక, నాగేంద్ర కళ్యాణ్ పాల్గొన్నారు.

# పీజీఆర్ఎస్ అర్జీలను చిత్తశుద్ధితో పరిష్కరించాలి

## కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్



కాకినాడ) సెప్టెంబర్ 1: ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు చిత్తశుద్ధితో పనిచేసి అర్జీదారుల సమస్యలకు నాణ్యమైన పరిష్కారాలు అందించాలని కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్ అధికారులను ఆదేశించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి సోమవారం నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ సోమవారం కాకినాడ కలెక్టరేట్ వివేకానంద హాలులో జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రత్యేక అధికారి జి.వీరపాండ్యన్, జేసీ రాహుల్ మీనా, ట్రైనీ కలెక్టర్ మానీషబీ జిల్లా రెవెన్యూ అధికారి జె.వెంకటరావు, హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యనారాయణ, బీసీ కార్పొరేషన్ ఈడీ ఎ.శ్రీనివాసు, సీపీవో పీ త్రినాథ్, ఎస్ఎస్ఏ పీవో వేణుగోపాల రావు తదితర అధికారులు హాజరై, కాకినాడ జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల నుంచి దరఖాస్తులను, అర్జీలను స్వీకరించారు. ఈ అర్జీలను ఆయా శాఖల అధికారులకు సూచిస్తూ వాటిపై సత్వరం సమగ్రమైన విచారాణ చేపట్టి తగిన పరిష్కారం అందించాలని అధికారులను ఆదేశించారు. బియ్యం కార్డు మంజూరు, కార్డులోని పేర్లు మార్పులు చేర్పులు, పింఛన్లు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఇళ్ల స్థలాలు, భూమి వివరాలు ఆన్ లైన్లో నమోదు, రీ సర్వే, ఆక్రమణలు తొలగింపు, డ్రైన్, కాలువల్లో పూడిక తొలగింపు, పారిశుద్ధ్యం, తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఆన్ లైన్ సమస్యలు వంటి అంశాలకు చెందిన మొత్తం-517 అర్జీలు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందన్నారు. పీజీఆర్ఎస్ కార్యక్రమంలో కింద ఆయా శాఖల్లో నమోదైన అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి అర్జీదారులకు నాణ్యమైన పరిష్కారం అందించాలని ఆయన తెలిపారు. జిల్లా స్థాయి అధికారి ఆడిట్ చేసి నివేదిక పంపించిన తర్వాత వాటిని రాష్ట్రస్థాయిలో ఆడిట్ కి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఒకే అంశంపై మరల మరల దరఖాస్తులు నమోదు అవుతున్న అంశాలపట్ల అధికారులు దృష్టి పెట్టాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి హాజరు కాలేకపోయిన అర్జీదారులు తమ అర్జీలను Meeko sam.ap.gov.in (మీకోసం.ఏపీ.జివోవి.ఇన్) వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చునని జిల్లా కలెక్టర్ తెలిపారు. అర్జీదార్లు తమ యొక్క అర్జీల నమోదు, అర్జీల ప్రస్తుత స్థితికి సంబంధించిన సమాచారం తెలుసుకోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1100 (డబల్ వన్ డబల్ జీరో) కి నేరుగా కాల్ చేయవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు కలెక్టరేట్ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.

**విభిన్న ప్రతిభావంతులకు ల్యాప్ టాప్ లను పంపిణీ చేసిన జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్..**

సోమవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో భాగంగా విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ నిధులు రూ.4,05,000 వేలతో రూ. 9 మంది విభిన్న ప్రతిభావంతులకు రూ.45 వేల ఖరీదైన ల్యాప్ టాప్ లను కాకినాడ జిల్లా ప్రత్యేక అధికారి వీరపాండ్యన్.. జేసీ రాహుల్ మీనా, డీఆర్వో వెంకటరావు, విభిన్న ప్రతిభావంతుల, హిజ్రాల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఏడీ ఎవై.శ్రీనివాసు ఇతర అధికారులతో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ద్వారా అర్హులైన డిగ్రీ చదువుతున్న దివ్యాంగులకు కొత్తగా ల్యాప్ టాప్ అందించడం గొప్ప శుభ పరిణామం అన్నారు. దరఖాస్తు చేసుకున్న దివ్యాంగులకు వెంటనే ల్యాప్ టాప్ లను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా మాట్లాడుతూ డిగ్రీ ఆ పై చదువుతున్న విభిన్న ప్రతిభావంతులను ప్రోత్సహించే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం విభిన్న ప్రతిభావంతుల కార్పొరేషన్ ద్వారా ల్యాప్ టాప్ ను ఉచితంగా అందిస్తుందన్నారు. అర్హత కలిగిన వారు ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకుంటే వారి దరఖాస్తులను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ల్యాప్ టాపులు మంజూరు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# డిజిటల్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక 27వ డివిజన్లో గల చోదిమెళ్ల గ్రామంలో ఘనంగా నిర్వహించారు

ఏలూరు, సెప్టెంబర్, 1 : డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని స్థానిక శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి) సోమవారం స్థానిక 27వ డివిజన్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటి మాట్లాడుతూ ప్రతీ నెల 1 వ తేదీ నుంచి 5 వ తేదీ లోపు రేషన్ పంపిణీ జరుగుతుందని, అప్పుడు తీసుకోకపోతే సచివాలయం సిబ్బంది ఇంటికి వచ్చి రేషన్ పంపించేస్తారని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరు రేషన్ కార్డుకు ఏ సమయంలోనైనా దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 సంవత్సరాల పూర్తయిన రోజున రేషన్ కార్డు పంపిణీ చేయడం సంతోషంగా ఉంది అని ఎమ్మెల్యే చెప్పారు.



ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ దాత్రి రెడ్డి, ఆర్టీసీ విజయవాడ రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఏం సి డిప్యూటీ మేయర్ పప్పు ఉమామహేశ్వరరావు, ఎమ్మార్వో గాయత్రి, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎంఆర్ పెదబాబు, నగర ప్రముఖులు చోడే వెంకటరత్నం, చైర్మన్ పూజారి నిరంజన్, ఆర్నెపల్లి తిరుపతిరావు, టిడిపి నాయకులు బొ ద్దాని శ్రీనివాస్, ఎడ్లపల్లి శివ, ప్రభృతులు పాల్గొన్నారు.

# ఒకరు నేత్రదానం ద్వారా ఇద్దరు అందులకు చూపు ఇవ్వవచ్చు

## జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి

భీమవరంసెప్టెంబర్ 1:జాతీయ నేత్రదాన పక్షోత్సవాల్లో భాగంగా పి జీఆర్ఎస్ సమావేశ మందిరం నందు సోమవారం జాతీయ నేత్రదాన పక్షోత్సవాలపై అవగాహన కరపత్రాలను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ ఆగస్టు 25 నుండి సెప్టెంబర్ 8వ తేదీ వరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో నేత్రదాన పక్షోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతోందన్నారు. నేత్రదానం ఒక గొప్ప దానమన్నారు. దీని ద్వారా మరణానంతరం మరణించిన వ్యక్తి కళ్ళు ఇద్దరు అందుల జీవితాల్లో వెలుగు నింపవచ్చు అన్నారు. వ్యక్తి మరణానంతరం కూడా వారి కళ్ళు జీవించే ఉంటాయన్నారు. నేత్రదానంపై గ్రామ, డివిజన్, జిల్లా స్థాయిలలో ప్రజల్లో అవగాహన కార్యక్రమాలను చేపట్టాలన్నారు. నేత్రదానం చేసిన వారు మరణానంతరం మరణించిన ఆరు గంటల లోపుగా



కార్నియాను సేకరించి అవసరమైన అందులకు అమర్చడం ద్వారా వారికి దృష్టిని తిరిగి ప్రసాదించవచ్చు అన్నారు. నేత్రదానాన్ని సామాజిక బాధ్యతగా తీసుకొని ప్రతి ఒక్కరు నేత్రదాన పక్షోత్సవ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, డిఎం అండ్ హెచ్ ఓ డా.జి.గీతా బాయి, గ్రామ వార్డు సచివాలయ అధికారి వై దోసి రెడ్డి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్.వెంకటేశ్వరరావు వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.


# భారత్ ఇప్పటికే ఆలస్యం చేసింది: సుంకాలపై ట్రంప్

**న్యూఢిల్లీ,:** భారత్‌పై విధించిన అధిక సుంకాలను అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సమర్థించుకునేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. అమెరికా యంత్రాంగం భారత్‌ను లక్ష్యంగా చేసుకుని ఇప్పటికే ఆధారాలు లేని ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే.ఈ నేపథ్యంలో ట్రంప్ మరోసారి సుంకాలపై వ్యాఖ్యలు చేశారు.భారత ప్రధాని నరేంద్ర మోదీ– రష్యా అధ్యక్షుడు పుతిన్ భేటీ ముగిసిన కొన్ని గంటల సమయంలోనే ట్రంప్ సోషల్ మీడియాలో పోస్టు పెట్టారు. భారత్‌తో వాణిజ్యం పూర్తిగా ఏకపక్ష విపత్తు అని పేర్కొన్నారు. అధిక సుంకాల కారణంగా భారత్‌కు అమెరికా వస్తువులను విక్రయించలేకపోతోందని ఆరోపించారు.అమెరికా వస్తువులపై దిగుమతి సుంకాలను సున్నాకు తగ్గించేందుకు భారత్ ముందుకు వచ్చిందని ట్రంప్ అన్నారు. అయితే.. అది ఆలస్యమవుతోందని పేర్కొన్నారు. వారు కొన్నేళ్ల క్రితమే అలా చేసి ఉండాల్సిందని వ్యాఖ్యానించారు. మోదీ–పుతిన్ భేటీ నేపథ్యంలో ట్రంప్ నుంచి ఈ వ్యాఖ్యలు రావడం గమనార్హం. అమెరికాకు భారత్ ఎక్కువ వస్తువులు విక్రయించి.. తక్కువ కొనుగోలు చేస్తుందన్నారు. ఏ దేశంపై వేయనంత సుంకాలను భారత్ అమెరికాపై వేసిందని చెప్పారు. సుంకాలు తగ్గిస్తామని భారత్ ఇప్పుడు ప్రతిపాదిస్తోందని, కానీ, ఇప్పటికే ఆలస్యమైందని ట్రంప్ అన్నారు.

# ఏపీలో వారందరికి కొత్తగా పింఛన్‌లు.. ఒక్కొక్కరికి నెలకు రూ.4వేల చొప్పున ఇస్తారు

అమరావతి :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దివ్యాంగులందరికీ పింఛన్లు ఇవ్వాలని నిర్ణయించింది. సెప్టెంబరు నెల పింఛన్లు అందరికీ అందిస్తామని తెలిపింది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద 63.61 లక్షల మందికి రూ.2,746.52 కోట్లు విడుదల చేసింది. లబ్ధిదారుల ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ చేస్తున్నారు, పారదర్శకత కోసం జియో కోఆర్డినేట్స్‌ను నమోదు చేస్తున్నారు. గతంలో అనర్హులుగా తేలిన 1.35 లక్షల మందికి వైద్యారోగ్యశాఖ నోటీసులు పంపిన సంగతి తెలిసిందే.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.. దివ్యాంగులందరికి పింఛన్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకుంది. సెప్టెంబరు నెల పింఛన్లు అందరికీ అందిస్తామని ప్రభుత్వం తెలిపింది. సెప్టెంబరు నెలలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద 63.61 లక్షల మందికి పింఛన్లు పంపిణీ చేయడానికి రూ.2,746.52 కోట్లు విడుదల చేసినట్లు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు. కొత్తగా స్పౌజ్ కేటగిరీ కింద 7,872 మందికి నెలకు రూ.4 వేల చొప్పున పింఛను ఇవ్వనున్నారు. దీని కోసం రూ.3.15 కోట్లు విడుదల చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దే పింఛన్లు పంపిణీ చేస్తున్నారు.. పారదర్శకత కోసం జియో కోఆర్డినేట్స్‌ను నమోదు చేస్తున్నారు. పింఛన్ల పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది. లబ్ధిదారుల ఇంటి వద్దే పింఛను అందిస్తున్నారు. దీని కోసం జియో కోఆర్డినేట్స్ నమోదు చేస్తున్నారు.గత 8 నెలలుగా తనిఖీలు జరిగాయి.. ఈ తనిఖీలలో 1.35 లక్షల మంది అనర్హులుగా తేలారు. వైద్యారోగ్యశాఖ వారికి నోటీసులు పంపింది.. అర్హత ఉంటే అప్పీలు చేసుకోవాలని సూచించింది. అప్పీలు చేసుకున్న వారికి సెప్టెంబరు పింఛన్ ఇస్తామన్నారు. అధికారులు 95 శాతం మంది అప్పీలు చేసుకున్నారని ప్రభుత్వానికి తెలిపారు. ఆగస్టులో ఎలా పింఛను ఇచ్చారో, అలాగే అందరికీ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది. నోటీసులు అందుకున్న వారిలో చాలామంది అనర్హులు ఉన్నారు.. వారి గురించి ఏం చేయాలో సెర్ప్, వైద్యశాఖ అధికారులు రెండు రోజుల్లో సమావేశమై నిర్ణయిస్తారు. మొత్తం 7.50 లక్షల దివ్యాంగుల పింఛన్లలో ఇంకా 2 లక్షల మందివి తనిఖీ చేయాల్సి ఉండగా.. తనిఖీలు కొనసాగించాలా వద్దా అనే దానిపై కూడా ఆ సమావేశంలో నిర్ణయం తీసుకుంటారు. త్వరలోనే దీనిపై ఒక స్పష్టత వస్తుంది.గత ప్రభుత్వ హయాంలో దివ్యాంగులు, హెల్త్ కేటగిరిలో అనర్హులు పింఛన్‌లు పొందారనే విమర్శలు వచ్చాయి.. ఫిర్యాదులు కూడా వచచాయి. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం ఈ ఏడాది జనవరి నుంచి తనిఖీలు చేపట్టింది. దివ్యాంగులు, హెల్త్ కేటగిరిలో పింఛన్‌లు పొందుతున్నవారికి పరీక్షలు నిర్వహించారు.. వీరిలో అనర్హుల్ని గుర్తించి నోటీసులు జారీ చేశారు.. అలాగే అప్పీల్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు.

## హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్.. రెండ్రోజుల పాటు ఈ ఏరియాల్లో నీళ్లు బంద్



హైదరాబాద్: హైదరాబాద్ నగర ప్రజలకు అలర్ట్. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై పైప్‌లైన్‌లో లీకేజీ కారణంగా పలు ప్రాంతాల్లో నీటి సరఫరాకు అంతరాయం కలగనుంది. రాజేంద్రనగర్ వద్ద మరమ్మత్తు పనులు చేపట్టనున్నందున షేక్‌పేట, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, మాదాపూర్ సహా పలు ప్రాంతాల్లో నేటి నుంచి రెండ్రోజుల పాటు నీటి సరఫరా నిలిచిపోతుంది. ప్రజలు నీటిని పొదుపుగా వాడుకోవాలని, అవసరమైన మేరకు నిల్వ చేసుకోవాలని మెట్రో వాటర్ బోర్డు సూచించింది.హైదరాబాద్ నగరవాసులకు అలర్ట్. గ్రేటర్ పరిధిలోని కొన్ని ప్రాంతాలకు తాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడనుంది. కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు ఫేజ్-3 పైప్‌లైన్‌లో లీకేజీ కారణంగా ఈ పరిస్థితి తలెత్తింది. లీకేజీలను సరిచేయడానికి రాజేంద్రనగర్ వద్ద భారీ మరమ్మత్తు పనులు చేపట్టనున్నారు. ఈ పనులు ఇవాళ ఉదయం 11 గంటల నుంచి మంగళవారం ఉదయం 7 గంటల వరకు, మొత్తం 20 గంటల పాటు కొనసాగుతాయి. ఈ మరమ్మత్తు పనుల వల్ల పలు ప్రాంతాల్లోని రిజర్వాయర్ల పరిధిలో నీటి సరఫరా నిలిచిపోతుందని మెట్రో వాటర్ బోర్డు ప్రకటించింది. రెండు రోజులపాటు షేక్పేట, జూబ్లీహిల్స్, గచ్చిబౌలి, మాదాపూర్, అయ్యప్ప సొసైటీ, కావూరి హిల్స్, ఫిల్మ్‌నగర్, ప్రశాసన్నగర్, తట్టిఖానా పరిధిలోని ప్రాంతాల్లో నీటి సరఫరా నిలిచిపోతుందని మెట్రోవాటర్ బోర్డు తెలిపింది.ఈ మరమ్మత్తు పనుల్లో భాగంగా రాజేంద్రనగర్ వద్ద 1400 ఎంఎం డయా పైప్‌లైన్‌లోని భారీ లీకేజీని సరిచేస్తారు. అంతేకాకుండా అత్తాపూర్ మూసీ వంతెన వద్ద 300 ఎంఎం స్కవర్ వాల్వ్ ఎక్స్‌టెన్షన్ పైప్‌లో ఉన్న లీకేజీని కూడా రిపేర్ చేస్తారు. అలాగే మైలార్‌దేవ్‌పల్లి ఫేజ్-3 పంప్ హౌస్‌లో పనిచేయని వాల్వ్‌లను కూడా మార్చనున్నారు. ఈ పనులను సకాలంలో పూర్తి చేయడానికి మెట్రో వాటర్ బోర్డు అదనపు సిబ్బందిని నియమించింది.హైదరాబాద్‌కు నీటి సరఫరా చేసే ప్రధాన ప్రాజెక్టులలో కృష్ణా డ్రింకింగ్ వాటర్ సప్లై ప్రాజెక్టు ఒకటి. కృష్ణానది జలాలను పంపింగ్ స్టేషన్ల ద్వారా నగరానికి సరఫరా చేస్తారు. ఈ పైప్‌లైన్‌లు చాలా పెద్దవిగా, అధిక ఒత్తిడిని తట్టుకునేలా నిర్మించబడ్డాయి. అయినప్పటికీ, పాత పైప్‌లైన్‌ల కారణంగా లేదా నిర్మాణ లోపాల వల్ల అప్పుడప్పుడు లీకేజీలు ఉంటున్నాయి. ఈ లీకేజీల వల్ల లక్షల లీటర్ల నీరు వృథా అవుతుంది. అంతేకాకుండా సరఫరాలో అంతరాయాలు ఏర్పడతున్నాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి మెట్రో వాటర్ బోర్డు తరచుగా మరమ్మత్తు, నిర్వహణ పనులను చేపడుతుంది. అందులో భాగంగానే తాజాగా తాత్కాలికంగా నీటి సరఫరా నిలిచిపోయింది. ఈ రెండు రోజులు ప్రజలు తమ అవసరాల కోసం నీటిని నిల్వ ఉంచుకోవాలని అధికారులు సూచించారు.

## ఏపీలో ఆ వాహనాలు ప్రభుత్వానికి రూపాయి కూడా ట్యాక్స్ కట్టక్కర్లేదు.. సుప్రీం కోర్టు సంచలన ఆదేశాలు

అమరావతి : ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్ టాక్సేషన్ చట్టం-1963 ప్రకారం, ప్రభుత్వ రహదారులపై నడపని వాహనాలకు పన్ను కట్టనవసరం లేదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ కు రవాణా సేవలు అందించే సంస్థ కేసులో ఈ తీర్పు వెలువడింది. ప్రైవేట్ స్థలాల్లో మాత్రమే వాహనాలు నడిపితే పన్ను చెల్లించాల్సిన అవసరం లేదని కోర్టు తేల్చి చెప్పింది. ఈ తీర్పు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది.ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్ టాక్సేషన్ చట్టం-1963 కింద మోటారు వాహనాల పన్నుపై సుప్రీంకోర్టు ఓ కీలకమైన తీర్పును ఇచ్చింది. పబ్లిక్ ప్లేసెస్ (ప్రభుత్వ మౌలిక సదుపాయాలైన రహదారులు, జాతీయ రహదారులు)లో వాహనం నడపకుండా, ప్రైవేట్ స్థలాలకే పరిమితమైతే పన్ను కట్టాల్సిన అవసరం లేదని కోర్టు తెలిపింది. రాష్ట్రీయ ఇస్పాత్ నిగమ్ లిమిటెడ్ కు రవాణా సేవలు అందిస్తున్న ఒక సంస్థ కేసులో ఈ తీర్పు వెలువడింది.తాము %=×చీూ% స్థలంలోనే వాహనాలను నడుపుతున్నామని.. కాబట్టి పన్ను మినహాయింపు ఇవ్వాలని ఆ సంస్థ కోరింది. ఈ



కేసు ముందు ఆంధ్రప్రదేశ్ హైకోర్టుకు చేరగా.. పబ్లిక్ ప్లేసులలో వాహనాలు నడపడం లేదని సంస్థ చెప్పిన వాదనలతో కోర్టు ఏకీభవించింది. ఈ మేరకు సంస్థ కట్టిన రూ. 22,71,700 పన్నును తిరిగి ఇవ్వాలని ఆదేశించింది.. దీంతో అధికారులు సుప్రీంకోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు కూడా హైకోర్టు తీర్పుతో ఏకీభవించింది. ప్రభుత్వ స్థలాల్లో వాహనం నడపకపోతే పన్ను వేయడం సరికాదని తెలిపింది. రోడ్లు, జాతీయ రహదారులు వంటి వాటిని ఉపయోగిస్తేనే పన్ను చెల్లించాలని జస్టిస్ మనోజ్ మిశ్ర, జస్టిస్ ఉజ్జల్ భుయాన్‌ల ధర్మాసనం తీర్పు చెప్పింది.'వాహనాన్ని ప్రభుత్వ స్థలాల్లో నడపకపోతే.. ఆ కాలానికి సదరు వాహన యజమానిపై మోటారు వాహనాల పన్ను భారం మోపడం సరికాదు' అని కోర్టు వ్యాఖ్యానించింది. ఆంధ్రప్రదేశ్ మోటార్ వెహికల్ టాక్సేషన్ చట్టం 1963లోని నిబంధన 3 ప్రకారం, పబ్లిక్ ప్లేసెస్ అనే పదాన్ని చట్టంలో ఎందుకు చేర్చారో కూడా ధర్మాసనం వివరించింది. ఈ మేరకు రోడ్లు, జాతీయ రహదారులు వంటి వాటిని ఉపయోగించినప్పుడే పన్ను చెల్లించాలని కోర్టు స్పష్టం చేసింది. ప్రైవేట్ స్థలాల్లో మాత్రమే నడిపితే పన్ను కట్టాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. ఈ తీర్పు ఏపీలో చర్చనీయాంశంగా మారింది.. ఇకపై రాష్ట్రంలో రోడ్లు, జాతీయ రహదారులు వంటి చోట్ల వాహనాలు నడిపితేనే పన్ను చెల్లించాలని పరోక్షంగా సుప్రీం కోర్టు తీర్పు ద్వారా క్లారిటీ వచ్చిందని చెప్పాలి

## ఏపీలో ఆ రైతులందరికి ప్రభుత్వం శుభవార్త.. బ్యాంక్ అకౌంట్‌లలోకి డబ్బులు



అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ రైతులకు శుభవార్త తెలిపింది. చంద్రబాబు నాయుడు ప్రభుత్వం తోతాపురి మామిడి రైతులకు కిలోకు రూ.4 సబ్సిడీని ఇస్తామని తెలిపింది. ఈ మేరకు ఈ నెలలోనే రైతుల ఖాతాల్లో జమ చేయనుంది. కేంద్రం కూడా రూ.1.86 సబ్సిడీ ఇవ్వడానికి అంగీకరించింది. దాదాపు 50 వేల మంది రైతులకు రూ.168 కోట్ల వరకు సబ్సిడీ అందుతుంది. ఈ ఏడాది 3.75 లక్షల టన్నుల తోతాపురి మామిడి కాయలను రైతులు అమ్మారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తోతాపురి మామిడి రైతులకి తీపికబురు చెప్పింది.. ప్రభుత్వం సబ్సిడీని ఈ నెలలోనే అందిస్తుంది. తోతాపురి మామిడి ధరలు బాగా తగ్గిపోగా.. రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సీజన్లో ఫ్యాక్టరీలు కిలోకు రూ.6 ఇచ్చాయి.. కానీ సీజన్ చివరికి రూ.8 కూడా ఇచ్చాయి. ర్యాంపులు కూడా మొదట్లో రూ.3 ఇచ్చి, ఆఖరికి రూ.8 వరకు ఇచ్చాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు స్పందించారు.. కిలోకు రూ.4 సబ్సిడీ ఇస్తామని ప్రకటించారు. సీఎం చంద్రబాబు కేంద్రానికి లేఖ రాశారు. కేంద్రం కిలోకు రూ.1.86 ఇవ్వడానికి ఒప్పుకుంది. మిగిలిన డబ్బుని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుంది. మొత్తంగా రైతులకు కిలోకు రూ.4 అందుతాయి. ఇటీవల జరిగిన కేబినెట్ సమావేశంలో తోతాపురి రైతులకు నిధులు విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు.ఈ మేరకు కేంద్రం కూడా రైతులకు సబ్సిడీపై ప్రకటన చేసిన సంగతి తెలిసిందే. ప్రభుత్వం రూ.4 సబ్సిడీ ప్రకటించడంతో రైతులకు ఊరట లభించింది. ఈ క్రమంలో దాదాపు 50 వేల మంది రైతులకి రూ.168 కోట్ల వరకు డబ్బులు జమ చేస్తారు. ఈ నెలలోనే.. త్వరలో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ కానున్నాయి. ఈ ఏడాది జిల్లా రైతులు 3.75 లక్షల టన్నుల తోతాపురి మామిడి కాయలు అమ్మారు. వీటిలో 2.30 లక్షల టన్నుల కాయలను ఫ్యాక్టరీలకు, 1.45 లక్షల టన్నుల కాయలను ర్యాంపుల్లో అమ్ముకున్నారు. అంతేకాకుండా రైతులు సుమారు 20 వేల టన్నుల కాయలను తిరుపతి జిల్లాకు తీసుకెళ్లి అమ్మారు. ప్రభుత్వం మొత్తం 4 లక్షల టన్నుల కాయలకు రూ.4 చొప్పున సబ్సిడీ ఇవ్వనుంది. దీని ద్వారా రైతులకు రూ.168 కోట్ల సబ్సిడీ అందుతుంది.మామిడి రైతుల వివరాలను ఫ్యాక్టరీలు, ర్యాంపుల దగ్గర సేకరించిన సంగతి తెలిసిందే. అనంతరం రైతుల వివరాలతో కూడిన జాబితాను రైతు సేవా కేంద్రాల్లో పరిశీలించారు. వ్యవసాయ అధికారులు, సిబ్బంది తోతాపురి రైతులతో సమావేశాలు నిర్వహించారు. రైతు సేవా కేంద్రాల్లో వ్యవసాయ అధికారులు రైతులతో సమావేశమయ్యారు. రైతుల అభ్యంతరాలను స్వీకరించి, అక్కడికక్కడే సరిచేశారు. ఫ్యాక్టరీల్లో మామిడి అమ్ముకున్న రైతుల జాబితాను మొదట పరిశీలించారు. ర్యాంపుల జాబితా పరిశీలన ఆలస్యంగా మొదలైంది. ఇప్పుడు ఆ జాబితాల పరిశీలన కూడా పూర్తయింది. ఈ మేరకు ముందుగా ఫ్యాక్టరీ రైతులకు సంబంధించిన 2.30 లక్షల టన్నుల డబ్బుల్ని బ్యాంక్ అకౌంట్‌లలో జమ చేయనున్నారు. అనంతరం ర్యాంపుల్లో అమ్మిన 1.45 లక్షల టన్నుల కాయలకు డబ్బులు అందజేస్తారు. ఈ మేరకు తోతాపురి మామిడి రైతుల అకౌంట్‌లలో డబ్బుల్ని జమ చేయనున్నారు. దీంతో మామిడి రైతులకు ఊరట దక్కనుంది.

## హైదరాబాద్ వాహనదారులకు గుడ్‌న్యూస్.. ఆ ఏరియాలో 120 ఫీట్లకు రోడ్డు విస్తరణ

హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు జీహెచ్ఎంసీ కేబీఆర్ పార్క్ చుట్టూ ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లతో పాటు రోడ్డు విస్తరణకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా బంజారాహిల్స్ రోడ్డు నంబర్-12ను విస్తరించనున్నారు. విరించి హాస్పిటల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు 6.5 కిలోమీటర్ల రోడ్డును రూ. 150 కోట్లతో విస్తరించనున్నారు. త్వరలో టెండర్లు పూర్తి చేసి పనులు ప్రారంభిస్తారు.హైదరాబాద్ నగరంలో పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను అధిగమించడానికి జీహెచ్ఎంసీ కీలకమైన ప్రాజెక్టును చేపట్టింది. కేబీఆర్ పార్కు చుట్టూ ఆరు ఫ్లైఓవర్లు, ఆరు అండర్‌పాస్‌ల నిర్మాణంతో పాటు రోడ్డు విస్తరణ పనులు జరగనున్నాయి. ఈ ప్రాజెక్టులో భాగంగా ముందుగా.. బంజారాహిల్స్ రోడ్డు నంబర్-12లోని విరించి హాస్పిటల్ నుంచి జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు 6.5 కిలోమీటర్ల రోడ్డును విస్తరించే పనులను వేగవంతం చేసింది. ప్రస్తుతం 60-70 అడుగుల వెడల్పు ఉన్న ఈ రోడ్డును 100-120 అడుగులకు విస్తరించడానికి జీహెచ్ఎంసీ రూ. 150 కోట్లతో టెండర్లను ఆహ్వానించింది.విరించి హాస్పిటల్ నుంచి అగ్రసేన్ మహారాజ్, నటుడు బాలకృష్ణ నివాసం మీదుగా జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ వరకు రోడ్డును విస్తరించనున్నారు. ఈ మార్గంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించడమే ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యం. ఈ రోడ్డు విస్తరణతో పాటు పార్కు చుట్టూ అండర్ పాసుల నిర్మాణం కోసం మొత్తం 299 ఆస్తులను సేకరించాల్సి ఉంది. ఈ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమై ఆస్తులకు సంబంధించిన మార్కింగ్ పూర్తయింది. జీహెచ్ఎంసీ టెండర్లు ఆహ్వానించడంతో పాటు, భూసేకరణ పనులను కూడా వేగవంతం చేస్తోంది. టెండర్లలో బిడ్లు దాఖలు చేయడానికి నేటి నుంచి ఈ నెల 16 వరకు గడువు ఉంది. ఆ తర్వాత పనులు ప్రారంభమవుతాయి.హైదరాబాద్ శరవేగంగా అభివృద్ధి చెందుతున్న నగరాల్లో ఒకటి. దీంతోపాటే వాహనాల సంఖ్య కూడా విపరీతంగా పెరిగింది. ఇది ప్రధానంగా ట్రాఫిక్ సమస్యలకు దారితీస్తోంది. సిగ్నల్స్ వద్ద సమయం వృథా కావటం, ప్రధాన రహదారులపై తరచుగా ట్రాఫిక్ జామ్‌లు నగర ప్రజలకు పెద్ద సవాలుగా మారాయి. ఈ సమస్యలను పరిష్కరించడానికి ప్రభుత్వం ఎస్సార్‌డీపీ (స్ట్రాటెజిక్ రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్) వంటి అనేక ప్రాజెక్టులను చేపట్టింది.ఎస్సార్‌డీపీ కింద ఇప్పటికే నగరంలోని వివిధ ప్రాంతాల్లో అనేక ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, ఎలివేటెడ్ కారిడార్‌లను నిర్మించారు. ఈ ప్రాజెక్టులు ట్రాఫిక్ రద్దీని తగ్గించి, ప్రయాణ సమయాన్ని గణనీయంగా తగ్గించాయి. కొత్తగా చేపడుతున్న విరించి హాస్పిటల్-జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్ రోడ్డు విస్తరణ పనులు కూడా ఈ మౌలిక వసతుల అభివృద్ధి ప్రణాళికలో భాగమే. ఈ ప్రాజెక్టు పూర్తయితే ఆ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గుముఖం పడతాయని, ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన ప్రయాణం అందుబాటులోకి వస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## ఏపీ ప్రభుత్వం ఆ పరీక్ష రద్దు చేస్తోందా.. విద్యార్థులకు నష్టం జరుగుతోందా.. ఓహో అసలు సంగతి ఇదా!

అమరావతి : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు ఉమ్మడి పరీక్ష విధానాన్ని రద్దు చేస్తోందన్న వార్తల్లో నిజం లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొందరు రాజకీయ దురుద్దేశంతో తప్పుడు ప్రచారం చేస్తున్నారని తెలిపింది. పీజీసెట్, ఈఏపీసెట్, ఐసెట్ కౌన్సిలింగ్ సకాలంలో జరుగుతున్నాయని, విద్యార్థులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. డిగ్రీ ఫలితాలు ఆలస్యమైనా, ప్రవేశాల్లో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకుంటున్నామని ఉన్నత విద్యాశాఖ తెలిపింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (సెట్) విధానాన్ని రద్దు చేస్తోందంటూ ప్రచారం జరుగుతోంది. దీని ద్వారా పీజీ విద్యార్థులకు నష్టం జరుగుతోందంటూ ఊహాగానాలు మొదలయ్యాయి. విశ్వవిద్యాలయాల వారీగా సీట్ల భర్తీకి ప్రభుత్వం జీవోలు తీసుకొస్తోందని.. . దీని వల్ల 2025-26 పీజీ ప్రవేశాలు ఆలస్యమయ్యే అవకాశం ఉందనే చర్చ జరుగుతోంది. ఈ క్రమంలో ఏపీ ప్రభుత్వం తరఫున ఫ్యాక్ట్ చెక్ టీమ్ స్పందించింది.. ఈ అంశంపై క్లారిటీ ఇచ్చింది.'పోస్టుగ్రాడ్యుయేషన్ కోర్సుల్లో ఉమ్మడి ప్రవేశ పరీక్ష విధానానికి మంగళం పాడుతున్నట్లు అసత్యాలు, అర్ధ సత్యాలతో చేస్తున్న ప్రచారం రాజకీయ దురుద్దేశంతో కూడుకున్నది. ఉన్నత విద్యావ్యవస్థలో సాధారణంగా జరిగే ప్రక్రియను రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేష్ కు ఆపాదిస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇలా తప్పుడు ప్రచారం చేయడం తీవ్ర ఆక్షేపణీయం. పీజీసీఈటీ 2025 పరీక్షలను ఈ సంవత్సరం ఎస్ వి యూనివర్సిటీ 9-6-2025 నుండి 13-6-2025 వరకు నిర్వహించింది. 25-6-2025న ఫలితాలు వెలువడ్డాయి. వివిధ కారణాలతో కొన్ని యూనివర్సిటీలలో డిగ్రీ ఫలితాలు ఆలశ్యంగా వచ్చే అవకాశం ఉన్నందున వారి కోసం వేచి ఉండకుండా తాము సీట్లు భర్తీ చేసుకునే వీలు కల్పించాలని కొన్ని విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు ప్రతిపాదించగా అందుకు అనుగుణమైన ఉత్తర్వులు ఇవ్వడమైనది. 2025-26 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఉన్నత విద్యాశాఖ కు 25-8-2025న ప్రభుత్వం లిఖితపూర్వకంగా ఆదేశాలిచ్చింది. యుజి, పీజీ కోర్సులు అందించే కాలేజీలను భౌతికంగా తనిఖీ చేసేందుకు సమయం లేనందున సంబంధిత యూనివర్సిటీలు షరతులతో కూడిన అనుమతులు ఇచ్చాయి. స్థానిక స్థానికేతరుల సమస్య చట్టపరంగా పరిష్కారం కావాల్సి ఉన్నది. వివిధ కారణాలతో తక్షణ డిగ్రీ పరీక్షల పూర్తి, సర్టిఫికెట్ల జారీ కొన్ని యూనివర్సిటీలు సకాలంలో పూర్తికాలేదు. పీజీసీఈటీ 2025 కేంద్రీకృత కౌన్సిలింగ్ కు షెడ్యూలు ఇచ్చేందుకు ఉన్నత విద్యాశాఖ అన్నిచర్యలు తీసుకున్నది' అని వివరించారు.'ఎంటెక్ 2025 ప్రవేశాల విషయానికి వస్తే పీజీసీఈటీ 2025ను ఈ సంవత్సరం ఆంధ్రా యూనివర్సిటీ 6-6-2025 నుంచి 8-6-2025 వరకు నిర్వహించింది. 1-8-2025న గేట్ మొదటి దశ కౌన్సిలింగ్ పూర్తి అయి సీట్ల కేటాయింపు కూడా జరిగింది. పీజీసీఈటీ మొదటి దశ కౌన్సిలింగ్ 17-7-2025 నుంచి 6-8-2025 వరకు జరిగింది కానీ 600 మంది విద్యార్థులు తమ సర్టిఫికెట్లను అప్ లోడ్ చేయనందున సీటు కేటాయింపు లెటర్లను జారీ చేయవద్దని ఉన్నత విద్యాశాఖ కోరింది. ఎంటెక్ సీట్ల కేటాయింపు జరిపేందుకు వీలుగా సర్టిఫికెట్ల జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని ఇప్పటికే ఉన్నత విద్యాశాఖ వివిధ విశ్వవిద్యాలయాల రిజిస్ట్రార్లతో 5 సార్లు సమావేశం అయింది. సర్టిఫికెట్ల అప్ లోడ్ కు తగిన సమయం ఇచ్చిన తర్వాత అభ్యర్థులకు సీటు కేటాయింపు లేఖలు ఇస్తూ రెండో విడత కౌన్సిలింగ్ కు చర్యలు తీసుకోవడమైనది' అని తెలిపారు.'ఐసెట్' 2025 ప్రవేశాల విషయానికి వస్తే ప్రవేశ పరీక్షను ఆంధ్రా యూనివర్సిటీ 7-5-2025 న నిర్వహించి 21-5-2025న ఫలితాలు వెలువరించింది. తొలి దశ కౌన్సిలింగ్ 10-7-2025న ప్రారంభమై 25-7-2025న ముగిసిన 25-7-2025న సీటు కేటాయింపు లేఖలు ఇవ్వడమైనది. సుమారు 500 మంది అభ్యర్థులు ఇంకా తమ సర్టిఫికెట్లను అప్ లోడ్ చేయాల్సి ఉన్నది. త్వరలో రెండో విడత కౌన్సిలింగ్ ప్రారంభం అవుతుంది. (ఈఏపీసెట్)మూడో విడత కౌన్సిలింగ్ కోసం అన్ని చర్యలు తీసుకోవడం పూర్తి అయింది. వాస్తవాలు ఈ విధంగా ఉండగా "పీజీకి 'సెట్' గోపం" శీర్షికతో ఓ దినపత్రిలో వార్త రాయడం, దాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేయడం విద్యార్థులను తప్పుదోవపట్టించేందుకు చేస్తున్న ప్రయత్నమే. ఉమ్మడి పరీక్ష విధానానికి మంగళం పాడుతున్నట్లు జరుపుతున్న ఉద్దేశపూర్వక తప్పుడు ప్రచారాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ఖండిస్తున్నది' అని క్లారిటీ ఇచ్చారు.

# పాకిస్తాన్ పంజాబ్ చరిత్రలోనే అతిపెద్ద వరద విధ్వంసం.. 20 లక్షల మంది ప్రజలు ప్రభావితం..

న్యూఢిల్లీ : పాకిస్తాన్ పంజాబ్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రాంతాలు తీవ్రమైన వరదలకు గురయ్యాయి. ఇప్పటివరకు 854 మంది మరణించారు. లక్షలాది మంది ప్రభావితమయ్యారు. అక్రమ నిర్మాణం, పేలవమైన పట్టణ ప్రణాళిక, వాతావరణ మార్పు పరిస్థితిని మరింత దిగజార్చుతున్నాయి. ప్రభుత్వం సహాయ చర్యలలో నిమగ్నమై ఉంది. అయితే పరిస్థితి తీవ్రంగా ఉంది. పాకిస్తాన్‌లో భారీ వర్షాల కారణంగా, పంజాబ్, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులలో వరద పరిస్థితి నెలకొంది. 5 లక్షల మంది తమ ఇళ్లను వదిలి వెళ్ళవలసి వచ్చింది. జాతీయ విపత్తు నిర్వహణ అథారిటీ ప్రకారం జూన్ 26 నుంచి ఆగస్టు 31 వరకు పాకిస్తాన్‌లో వరదల కారణంగా మరణించిన వారి సంఖ్య 854కి పెరిగింది. 1100 మందికి పైగా గాయపడ్డారు. %చీణమీూ% ప్రకారం మరణాలలో మూడింట రెండు వంతుల మంది ఇళ్ళు కూలిపోవడం, ఆకస్మిక వరదల కారణంగా సంభవించగా వందలాది మంది మృతి చెందారు. పంజాబ్ చరిత్రలో ఇది అతిపెద్ద వరద అని పంజాబ్ మంత్రి, ఔరంగజేబ్ అన్నారు. 20 లక్షల మంది వరదల బారిన పడ్డారు. సట్లెజ్, చీనాబ్, రావి నదుల నీటి మట్టం ఇంతగా పెరగడం ఇదే మొదటిసారి. 2022 వరద పాకిస్తాన్‌లో ఇప్పటివరకు సంభవించిన అత్యంత వినాశకరమైన వరదలలో ఒకటి. ఈ సమయంలో 3 కోట్లకు పైగా ప్రజలు తమ ఇళ్లను వదిలి వెళ్ళవలసి వచ్చింది. 1,700 మందికి పైగా మరణించారు. దాదాపు 30 బిలియన్ డాలర్లు అంటే ? 2.64 లక్షల కోట్లు నష్టం వాటిల్లింది. 2022 వరద పాకిస్తాన్‌కు 14.8 బిలియన్ డాలర్లు (? 1.30 లక్షల కోట్లు) నష్టం కలిగించింది. దాని %+ఞూ% 15.2 బిలియన్ డాలర్లు (? 1.32 కోట్లు). పాకిస్తాన్‌లో వరదలకు కారణం ఏమిటో తెలుసుకుందాం. రుతుపవనాలు, వాతావరణ మార్పు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ పరిస్థితులు మారుతున్నాయి. 250 మిలియన్ల జనాభా కలిగిన పాకిస్తాన్, వాతావరణ మార్పుల వల్ల ఎక్కువగా ప్రభావితమైన దేశాలలో ఒకటి. వర్షాకాలంలో పాకిస్తాన్ సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం పడుతుంది. 2022లో సాధారణం కంటే దాదాపు 23 రెట్లు ఎక్కువ వర్షపాతం నమోదైంది. వర్షాకాలంలో సింధు, జీలం, సట్లెజ్ వంటి నదుల్లో వాటి సామర్థ్యం కంటే ఎక్కువ నీటితో ప్రవహిస్తాయి. దీని వలన చుట్టుపక్కల ప్రాంతాలలో వరదలు సంభవిస్తాయి. పాకిస్తాన్‌తో సహా దక్షిణాసియా దేశాలన్నింటిలో, 70 నుంచి 80% వర్షపాతం సాధారణంగా రుతుపవనాల సమయంలో (జూన్ చివరి నుంచి సెప్టెంబర్ వరకు) సంభవిస్తుంది. ఈ సంవత్సరం, ఉత్తర గిల్గిట్-బాల్టిస్తాన్ ప్రాంతం తీవ్రమైన వేడిని ఎదుర్కొంది. ఇది రుతుపవనాల వల్ల కలిగే నష్టాన్ని మరింత తీవ్రతరం చేసింది. గిల్గిట్-బాల్టిస్తా వేలాది ప్రధాన హిమానీనదాలకు నిలయం. సముద్ర మట్టానికి కనీసం 1,200 మీటర్ల ఎత్తులో ఉన్నప్పటికీ పర్వత ప్రాంతంలోని కొన్ని ప్రాంతాలలో 48 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఈ సంవత్సరం హిమానీనదాలు వేగంగా కరిగిపోయాయి. వరదల ప్రమాదం పెరిగింది. పాకిస్తాన్ విధానాలు కూడా బాధ్యతాయుతమైనవి ప్రభుత్వ తప్పుడు విధానాల వల్లే వరద పరిస్థితి మరింత దిగజారిందని నిపుణులు అంటున్నారు. పంజాబ్, ఖైబర్ పఖ్తుంఖ్వాలో ప్రజలు చనిపోవడానికి కారణం నది ఒడ్డున అక్రమంగా నిర్మించిన ఇళ్ళు. ఈ ఇళ్ళు పేలవంగా నిర్మించబడ్డాయి. ఆకస్మిక వరదలో కొట్టుకుపోయాయి. %ఖచీ-ఝఎఊఫ్% 2023 నివేదిక పాకిస్తాన్ అస్తవ్యస్తమైన పట్టణ ప్రణాళిక సమస్యను హైలైట్ చేసింది. గ్రామాల నుంచి నగరాలకు వేగంగా వలసలు జరుగుతున్నాయని నివేదిక పేర్కొంది. దీని కారణంగా మురికివాడల సంఖ్య పెరిగింది. పట్టణ జనాభాలో 50% కంటే ఎక్కువ మంది మురికివాడలు లేదా స్థావరాలలో నివసించవలసి వస్తుంది. ఈ స్థావరాలలో చాలా వరకు నదికి చాలా దగ్గరగా, చట్టవిరుద్ధంగా నిర్మించబడ్డాయి. చీనాబ్, రావి, సట్లెజ్ నదులు ఒకేసారి ఉప్పొంగిపోతున్నాయి. భారతదేశ సరిహద్దులో ఉన్న పంజాబ్ గుండా ప్రవహించే మూడు అంతర సరిహద్దు నదుల నీటి మట్టం గణనీయంగా పెరిగింది. ఇది 2,300 కి పైగా గ్రామాలను ప్రభావితం చేసింది. చీనాబ్, రావి, సట్లెజ్ పొంగిపొర్లుతున్నాయి.



పాకిస్తాన్ చరిత్రలో మూడు ప్రధాన నదులు ఒకేసారి పొంగి ప్రవహించడం ఇదే మొదటిసారి. పంజాబ్ ప్రావిన్స్‌లో 10 మంది మృతి గత 24 గంటల్లో పాకిస్తాన్‌లో వరదల కారణంగా 15 మంది మరణించారు. పంజాబ్ ప్రావిన్స్‌లో 10 మంది మరణించగా, ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్స్‌లో 5 మంది మరణించారు. ఇప్పటివరకు లక్షలాది మంది వరదల బారిన పడ్డారని పంజాబ్ సమాచార మంత్రి అజామ్ బుఖారీ తెలిపారు. పంజాబ్‌లో సంభవించిన తీవ్రమైన వరదల కారణంగా 20 లక్షలకు పైగా ప్రజలు ప్రభావితమయ్యారని, ప్రభుత్వం వరదల్లో చిక్కుకున్న 7.60 లక్షల మందిని, 5 లక్షలకు పైగా జంతువులను రక్షించిందని ఆయన అన్నారు. పంజాబ్ రాజధాని లాహోర్‌లో 15 లక్షల మంది ప్రజలు ప్రభావితమయ్యారు. పంజాబ్ ప్రావిన్షియల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అథారిటీ డేటా ప్రకారం.. ఆదివారం ఉదయం 8 గంటల వరకు 24 గంటల్లో లాహోర్, హాఫీజాబాద్, ముల్తాన్ జిల్లాల్లోని డజనుకు పైగా ప్రదేశాలలో 60 మిల్లీమీటర్ల (మిమీ) కంటే ఎక్కువ వర్షం కురిసింది. 4 చోట్ల 120 మిమీ కంటే ఎక్కువ వర్షం కురిసింది. పంజాబ్ ఇప్పటివరకు అత్యంత దారుణమైన వరదలలో ఒకటిగా ఉంది. ప్రభుత్వం 24 గంటలూ సహాయక చర్యలు చేపడుతోంది.

## రాష్ట్రంలోని గణేష్ నిమజ్జన కార్యక్రమాల్లో ప్రమాదాలపై సీఎం చంద్రబాబు విచారం!



అమరావతి :ఆంధ్రప్రదేశ్‌లోని వెస్ట్ గోదావరి జిల్లా తూర్పుతాళ్ళ గ్రామంలో గణేష్ నిమజ్జనంలో అపశ్రుతి చోటుచేసుకుంది. స్థానికంగా ఏర్పాట్లు చేసిన గణేష్ విగ్రహ ఊరేగింపు చేస్తుండగా ఒక్కసారిగా ప్రమాదం చోటుచేసుకుంది. విగ్రహాన్ని తీసుకెళు తున్న ట్రాక్టర్ అదుపుతప్పి ఒక్కసారిగా జనాలపైకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో నలుగురు భక్తులు ప్రాణాలు కోల్పోగా, మరి కొందరు భక్తులు గాయపడ్డారు. వెంటనే రంగంలోకి దిగిన పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గాయపడిన వారిని వెంటనే స్థానిక హాస్పిట్‌కు తరలించారు. చనిపోయిన వారి మృతదేహాలను స్వాధీనం చేసుకుకొని పోస్ట్‌మార్టం నిమిత్తం హాస్పిటల్‌కు తీసుకెళ్లారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఎంతో సంతోషంగా వేడుక జరుపుకుంటున్న వారు ప్రమాదానికి గురై ప్రాణాలు కోల్పోవడంపై రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయా ఘటనల్లో పలువురు ప్రాణాలు కోల్పోవడంపై ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాదంలో గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని అధికారులను ఆదేశించారు. అదే విధంగా అల్లూరి సీతా రామరాజు జిల్లా పాడేరు చింతలవీధి జంక్షన్ లో వినాయక నిమజ్జన కార్యక్రమంలో ప్రమాదంలో మరో ఇద్దరు మృతి చెందడంపై కూడా ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో మరో ఆరుగురు గాయపడినట్లు అధికారులు వివరించారు. వారికి అందు తున్న వైద్య సాయంపై సిఎం ఆరా తీశారు. నిర్లక్ష్యంతో ప్రమాదానికి కారణమైన వారిపై కఠిన చర్యల తీసుకోవాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు.

## ఈ నెలలో 12 గంటల పాటు శ్రీవారి ఆలయం మూసివేత..



అమరావతి :ఈ నెలలో రెండవ చివరి చంద్ర గ్రహణం ఏర్పడనుంది. ఈ గ్రహణం భారత దేశంలో కనిపించనున్న సంగతి తెలిసిందే. దీంతో గ్రహణ సూతక కాలం ఉంటుంది. ఈ నేపథ్యంలో ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రం తిరుమల తిరుపతి దేవస్థానం భక్తుల కోసం ఒక కీలక ప్రకటన చేసింది. శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం సెప్టెంబర్ 7, 2025న చంద్రగ్రహణం కారణంగా మూసివేయబడుతుందని టిటిడి ప్రకటించింది. ఆలయ పరిపాలన ప్రకారం సెప్టెంబర్ 7న మధ్యాహ్నం 3:30 గంటలకు శ్రీవారి ఆలయం మూసివేయనున్నారు. చంద్ర గ్రహణం వీడి ఆలయాన్ని సంప్రదాయం ప్రకారం శుద్ధి కర్మలను చేసిన తర్వాత సెప్టెంబర్ 8, 2025న తెల్లవారుజామున 3:00 గంటలకు తిరిగి తెరవనున్నట్లు ప్రకటించారు.

**సాంప్రదాయ ఆచారాల ప్రకారం మూసివేత**

హిందూ సంప్రదాయాల ప్రకారం సూర్య, చంద్ర గ్రహణాల సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాలు మూసివేస్తారు. ఎందుకంటే గ్రహణ సమయం పూజలు నిర్వహించడానికి అశుభకరమైనదిగా భావిస్తారు. భారతదేశంలోని పవిత్ర ఆధ్యాత్మిక క్షేత్రంలో ఒకటైన తిరుమల తిరుపతి ఆలయం ఈ ఆచారాన్ని ఖచ్చితంగా పాటిస్తుంది. ఈ కాలంలో ఆలయంలో శ్రీవారి దర్శనం, అన్ని రకాల సేవలు నిలిపివేయబడతాయి. చంద్రగ్రహణం ముగిసిన తర్వాత%ౌ% ఆలయ పూజారులు పుణ్యహవచనం (శుభ్రపరిచే ఆచారాలు), ఇతర వేద ఆచారాలను నిర్వహించి భక్తుల కోసం ఆలయాన్ని తిరిగి తెరుస్తారు. గ్రహణం తర్వాత శుద్ధి కర్మలు పూర్తయిన వెంటనే ఆలయంలో అన్ని సాధారణ సేవలు, దర్శనాలు తిరిగి ప్రారంభమవుతాయి.

**శ్రీవారి భక్తులపై ప్రభావం**

తిరుమల ఆలయం మూసి వేయనున్న నేపథ్యంలో ఈ సమయంలో శ్రీవారి దర్శనం కోసం ఏర్పాటు చేసుకున్న వేలాది మంది భక్తులపై ప్రభావం చూపుతుందని భావిస్తున్నారు. సవరించిన సమయాలకు అనుగుణంగా యాత్రికులు తమ దర్శనాలను తిరిగి షెడ్యూల్ చేసుకోవాలని, అందుకోసం టిటిడి అధికారిక వెబ్ ని సందర్శించి ఆలయ దర్శన సమయం గురించి సమాచారం తెలుసుకోవాలని టిటిడి అధికారులు కోరారు. సెప్టెంబర్ 8 తెల్లవారుజామున భారీ సంఖ్యలో భక్తులు శ్రీవారి దర్శనం కోసం వచ్చే అవకాశం ఉందని అంచనా వేస్తున్న టీటీడీ సిబ్బంది అందుకు అనుగుణంగా ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు సిద్ధం అవుతుందని ఆలయ అధికారులు చెప్పారు,

## తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం.. సీబీఐకి కాళేశ్వరం ప్రాజెక్టు కేసు అప్పగింత

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతిపై తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ప్రాజెక్టులోని అవినీతి, వైఫల్యాలపై లోతైన దర్యాప్తు కోసం కేసును సీబీఐకి అప్పగించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శాసనసభలో ప్రకటించారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చి లక్ష కోట్లు దుర్వినియోగం చేశారని ఆయన ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంశంపై తెలంగాణ ప్రభుత్వం సంచనల నిర్ణయం తీసుకుంది. కాళేశ్వరం బ్యారేజీల అవినీతి, వైఫల్యాలపై మరింత లోతైన దర్యాప్తు కోసం ఈ కేసును సీబీఐకి అప్పగించాలని డిసైడ్ అయింది. ఈ మేరకు శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టులో కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యం ఉన్నందున సీబీఐ దర్యాప్తు సరైన నిర్ణయమని ఆయన పేర్కొన్నారు. ఆదివారం రెండోరోజు అసెంబ్లీ సమావేశం జరగ్గా.. సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ప్రాజెక్టు పేరు మార్చి దోచుకున్నవారిని శిక్షించడం అవసరమని, గత ప్రభుత్వం చేసిన తప్పులను ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్‌లు తమ నివేదికల్లో స్పష్టం చేశాయని తెలిపారు. తమ పరిధిలోని సంస్థతో దర్యాప్తు చేయిస్తే, తమ చిత్తశుద్ధిని



శంకిస్తారనే కారణంతోనే ఈ నిర్ణయం తీసుకున్నామని ఆయన చెప్పారు. ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చి రూ. లక్ష కోట్లు దుర్వినియోగం చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మిస్తే నిర్మాణ, నిర్వహణ వ్యయం తగ్గేదని, కానీ కాంట్రాక్టర్ల కమీషన్ల కోసం ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చారని ఆరోపించారు. ఈ ప్రాజెక్టు వ్యయం రూ.38 వేల కోట్ల నుంచి రూ.1.47 లక్షల కోట్లకు చేరిందని ఆయన వెల్లడించారు. మేడిగడ్డ కూలిపోవడంతో రూ. లక్ష కోట్లు గోదావరిలో కొట్టుకుపోయాయని, దీనిపై విచారణను గత ప్రభుత్వం అడ్డుకుందని రేవంత్ అన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ నివేదిక వాస్తవాలను బయటపెట్టడం వల్లే ప్రతిపక్షం దానిని తక్కువచేసి మాట్లాడుతోందని ఆయన అన్నారు. జస్టిస్ ఘోష్ కమిషన్ తమకు నోటీసులు ఇవ్వలేదంటూ కోర్టును ఆశ్రయించడం ద్వారా గత ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావు వితండవాదం చేస్తున్నారని ఆరోపించారు. తాము ప్రజలకు ఇచ్చిన హామీ ప్రకారం దోషులపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నిజాం కన్నా సంపన్నుడు కావాలనే దురాశతో లేదా కుటుంబ ఒత్తిడితో కేసీఆర్ ఈ ప్రాజెక్టును మేడిగడ్డకు మార్చారని సీఎం ఆరోపించారు. తుమ్మిడిహెట్టి వద్ద ప్రాజెక్టు నిర్మాణాన్ని మహారాష్ట్ర ఎన్నడూ వ్యతిరేకించలేదని, అయితే ఎక్కువ ముంపు ప్రాంతం వస్తుందని మాత్రమే సూచించిందని ఆయన అన్నారు. కానీ రూ. లక్ష కోట్లు కొల్లగొట్టాలనే దురుద్దేశంతోనే ఈ ప్రాజెక్టు స్థలాన్ని మార్చారని ఆరోపించారు. ఈ కుంభకోణానికి పాల్పడినవారిని శిక్షిస్తామని ఆయన హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటన అనంతరం సభ నిరవధికంగా వాయిదా పడింది.

## ఆర్టీసీ డ్రైవర్లు వాటి వాడకంపై నిషేధం..


హైదరాబాద్: ప్రయాణికుల భద్రత కోసం తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై డ్యూటీలో డ్రైవర్లు సెల్‌ఫోన్లు వాడకూడదని ఆదేశించింది. ప్రమాదాలను నివారించడానికి ఈ పైలట్ ప్రాజెక్ట్‌ను 11 డిపోల్లో ప్రారంభించారు. అత్యవసర సమాచారం కోసం డిపోలో ప్రత్యేక ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేశారు. బస్సు ప్రయాణికుల భద్రతను మెరుగుపరచడానికి తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఎస్ఆర్టీసీ) కీలక నిర్ణయం తీసుకుంది. డ్రైవర్లు డ్యూటీలో ఉండగా సెల్‌ఫోన్లను వినియోగించకూడదని ఆదేశాలు జారీ చేసింది. దీని ద్వారా డ్రైవర్ల నిర్లక్ష్యం వల్ల జరిగే ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చని సంస్థ భావిస్తోంది. ఈ కొత్త నిబంధన నేటి నుంచి పైలట్ ప్రాజెక్ట్‌గా అమలులోకి రానుంది. డ్యూటీలో చేరేముందు డ్రైవర్లు తమ సెల్‌ఫోన్‌లను స్విచ్ఛాఫ్ చేసి, డిపోలోని సెక్యూరిటీ ఆఫీసర్ లేదా కార్యాలయంలో డిపాజిట్ చేయాలి. విధులు ముగించుకున్న తర్వాత డ్రైవర్లు తమ ఫోన్‌లను తిరిగి తీసుకోవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో డ్రైవర్‌కు సమాచారం అందించడానికి డిపోలో ప్రత్యేకంగా ఒక ఫోన్ నంబర్‌ను ఏర్పాటు చేశారు. ఈ నంబర్‌కు కాల్ చేస్తే, ఆ సమాచారాన్ని బస్సు కండక్టర్ ద్వారా డ్రైవర్‌కు చేరవేస్తారు. మొదటి దశలో రాష్ట్రంలోని 11 రీజియన్ల నుంచి ఒక్కో డిపోను ఈ పైలట్ ప్రాజెక్టు కోసం ఎంపిక చేశారు. సికింద్రాబాద్ రీజియన్‌లో కూకట్‌పల్లి, హైదరాబాద్ రీజియన్‌లో ఫరూక్‌నగర్, రంగారెడ్డి: వికారాబాద్, ఆదిలాబాద్: ఉట్నూర్, కరీంనగర్: జగిత్యాల, మహబూబ్‌నగర్: కొల్లాపూర్, మెదక్: సంగారెడ్డి, నల్గొండ: మిర్యాలగూడ, ఖమ్మం రీజియన్‌లో ఖమ్మం, నిజామాబాద్: కామారెడ్డి, వరంగల్: పరకాల డిపోల్లో సెల్‌ఫోన్లను నిషేధించారు. ఈ పైలట్ ప్రాజెక్టు ఫలితాల ఆధారంగా నిబంధనను దశలవారీగా రాష్ట్రవ్యాప్తంగా అన్ని డిపోల్లోనూ అమలు చేయాలని టీజీఎస్ఆర్టీసీ ప్రణాళిక వేసింది. ఈ నిర్ణయం వెనుక ముఖ్య ఉద్దేశ్యం ప్రయాణికుల భద్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వడమేనని సంస్థ అధికారులు తెలిపారు. ఈ నిర్ణయం వెనుక ప్రధాన కారణం డ్రైవింగ్ చేసేటప్పుడు సెల్‌ఫోన్ వాడకం వల్ల జరిగే ప్రమాదాలను తగ్గించడం. ఇటీవల కాలంలో డ్రైవర్లు డ్రైవింగ్ చేస్తూ ఫోన్‌లో మాట్లాడుతూ నిర్లక్ష్యం వహించడం వల్ల అనేక ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇలాంటి సంఘటనలను నివారించి ప్రయాణికులను సురక్షితంగా వారి గమ్యస్థానాలకు చేర్చడమే టీజీఎస్ఆర్టీసీ లక్ష్యం. ఈ కొత్త నిబంధన వల్ల డ్రైవర్లు పూర్తి దృష్టిని డ్రైవింగ్‌పైనే పెట్టగలరని



అధికారులు చెబుతున్నారు. ఇప్పటికే డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై టీజీఎస్ఆర్టీసీ కఠిన నిబంధనలను అమలు చేస్తోంది. ఇప్పుడు ఈ కొత్త నిబంధనతో ప్రయాణాల్లో భద్రత మరింత పెరుగుతుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం ప్రజల నుంచి మంచి ఆదరణ పొందే అవకాశం ఉంది. డ్రైవర్లు కూడా ఈ నిబంధనకు సహకరించి, ప్రయాణికులకు సురక్షితమైన ప్రయాణాన్ని అందించాలని సంస్థ కోరింది.

## యాదగిరిగుట్టకు అరుదైన గౌరవం.. కెనడా ప్రధాని మార్క్ కార్నీ ప్రశంస


హైదరాబాద్: యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయ సేవలకు అంతర్జాతీయ గుర్తింపు లభించింది. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆలయ సేవలను కొనియాడుతూ అధికారులకు లేఖ రాశారు. ఒట్టావాలో జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ప్రశంసించారు. ఈ గుర్తింపుతో ఆలయం ప్రపంచవ్యాప్తంగా మరింత ప్రాచుర్యం పొందే అవకాశం ఉంది. %తెలంగాణ తిరుమలగా పేరుగాంచిన యాదగిరిగుట్టలోని శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి సేవలకు అరుదైన అంతర్జాతీయ గుర్తింపు లభించింది. కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ ఆలయ సేవలను అభినందిస్తూ ఆలయ నిర్వాహకులకు లేఖ రాశారు. కెనడాలోని ఒట్టావా నగరంలో ఇటీవల జరిగిన స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ ఉత్సవాలు హిందూ సంస్కృతిలోని ఆధ్యాత్మికత, ఐక్యతను చాటిచెబుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం కెనడాలోని నాలుగు రాష్ట్రాల్లో స్వామివారి కల్యాణోత్సవాలు జరుగుతున్నాయి. ఈ అంతర్జాతీయ గుర్తింపుపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ, ఆలయ ఈవో వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. భక్తులకు మరింత మెరుగైన సేవలు అందిస్తామని ఈవో వెల్లడించారు. తెలంగాణలో



యాదగిరిగుట్ట ఆలయం పునరాభివృద్ధి తర్వాత భక్తుల సంఖ్య భారీగా పెరిగింది. ఈ పునరాభివృద్ధిలో భాగంగా ఆలయ ప్రాంగణాన్ని విస్తరించారు, కొత్తగా మౌలిక సదుపాయాలు కల్పించారు. ఆలయానికి స్వర్ణగోపురం సైతం ఏర్పాటు చేశారు. దీనికోసం ఆలయ నిర్వాహకులు భక్తుల నుంచి విరాళాలు సేకరించారు. దాదాపు 65 కేజీల బంగారంతో స్వర్ణ గోపురం రూపుదిద్దుకోగా.. ఇది పూర్తయిన తర్వాత యాదగిరిగుట్ట ఆలయం మరింత అద్భుతంగా, సుందరంగా మారింది. ఇక గతంలో ఆలయానికి వచ్చే భక్తులు ఇబ్బందులు పడేవారు. కానీ ఇప్పుడు మెరుగైన సౌకర్యాలతో వారు సులభంగా దర్శనం చేసుకోగలుగుతున్నారు. ముఖ్యంగా ప్రభుత్వం ప్రారంభించిన మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం తర్వాత మహిళా భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అందుబాటులోకి రావడం వల్ల సాధారణ రోజుల్లోనూ ఆలయానికి భారీగా భక్తులు వస్తున్నారు. పెరుగుతున్న రద్దీని దృష్టిలో ఉంచుకుని, ఆలయ నిర్వాహకులు భద్రతను కూడా పెంచారు. క్యూలైన్ల నిర్వహణ, అన్నదానం, తాగునీటి సౌకర్యాలు వంటి అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు. తాజా అంతర్జాతీయ గుర్తింపుతో యాదగిరిగుట్ట ఆలయం ప్రపంచవ్యాప్తంగా మరింత గుర్తింపు పొందే అవకాశం ఉంది. భవిష్యత్తులో ఈ ఆలయం ఆధ్యాత్మిక పర్యాటక రంగంలో కీలక కేంద్రంగా మారే అవకాశాలున్నాయి. ఆలయ అభివృద్ధిలో భాగంగా ప్రయాణ సౌకర్యాలు, వసతి గృహాలు, ఇతర సౌకర్యాలను కూడా మరింత మెరుగుపరచాలని ప్రభుత్వం ప్రణాళికలు వేస్తోంది.

# A Cooperative Revolution

Today, the people are not just coming — they are rising, organising, and building cooperatives. Today, the Ganga is not just flowing — she is carrying our dreams to the world There is a wound in every Bihari soul — not one of failure, but of forgotten potential. Every season, lakhs leave their villages not in pursuit of dreams, but in flight from drought, joblessness, and the slow starvation of opportunity. They become the labourers who build skyscrapers in Mumbai, the drivers who move Delhi, the masons who raise Gujarat, the servers in Goa, and the sweepers in foreign cities — all while their own land, rich with history and harvest, remains uncultivated by policy, unwatered by vision. Yet within this pain lies Bihar's most powerful truth: It does not lack capability. It lacks a platform. Let us look east — to a tiny island nation that in 1965 was expelled from its union and left to fend for itself.Singapore had no army, no natural resources, no economic structure — and on national television, its Prime Minister, Lee Kuan Yew, wept openly, saying, "I don't know what we will do now." But he built. He turned the sea into ports, the ports into trade, and trade into transformation. He attracted global investment not through tax breaks, but through trust, certainty, and speed. He made Singapore the fastest place for justice, the cleanest city, and one of the richest nations on Earth.Today, Singapore has a per capita GDP of around $90,000 — and Bihar, with twenty times the population, far greater land, and the holy Ganga flowing through its heart, has even more reason to rise.What Singapore achieved with oil, ports, and certainty — Bihar can achieve with soil, rivers, and cooperative solidarity. With over 13 crore hardworking citizens, Asia's largest inland waterway in the Ganga, unmatched agri-biodiversity, the highest biomass availability, and an extraordinary youth force — Bihar is not a poor state. It is an ignored opportunity.But here lies the difference: Bihar's path must not be built on corporate capture or elite-led design. It must be built through a bottom-up Cooperative Econo mic Frame work — where PACS are not treated as mere scheme-postmen, but as economic engines. A vision where farmers become factory-owners, not contract growers. Where every crop harvested is processed, packaged, and shipped — from Bihar's riverbanks to global markets under its own cooperative brand. Imagine PACS-led clusters in Samastipur processing pulses, dairy hubs in Siwan exporting to Oman, and makhana units in Mithilanchal filling shelves in Seoul. With Cooperative Export Zones anchored along the Ganga, Bihar's produce does not need to beg for markets — the world becomes its customer. And unlike SEZs that push people out, CEZs empower them — creating employment at home, halting forced migration.But this is only the first tier. The second lies in the vision of an Eastern Economic Corridor — powered by Bihar's agro-strength and Jharkhand's mineral-rich abundance. The synergy of food and metal, manpower and machine, heritage and innovation, bound by a cooperative model, can be India's most untapped economic revolution. From bamboo packaging to bio-fertilisers, from herbal exports to millets and green energy — the Cooperative Value Chain becomes a way not just to produce but to prosper together. To structure this, Bihar needs a Three-Tier Cooperative Employment Plan: Tier 1: Village-level PACS and FPOs enabling farmers with finance, tools, storage, and primary processing. Tier 2: Block-level clusters for branding, skilling, food labs, agri-logistics, cold chains, and value addition. Tier 3: State and international-level Export Parks, Digital Service Hubs, and Cooperative Trade Ports integrated with the Ganga and railways.This model alone can create ten million dignified jobs — not by pushing people to metros, but by creating a metro of minds and markets right here. It restores dignity, halts exodus, builds rural industry, and offers global investors a stable, cooperative partner with unmatched workforce loyalty and resource depth.But none of this will work with borrowed ideas. Bihar's Coopera tive Policy must be written by its own farmers, for its own future — not by those who see PACS as parking lots for political privilege or corporate handmaidens. India today faces a dangerous drift — where agriculture is being privatised without consent, rural wealth extracted for urban margins, and federalism weakened through centralised economic designs. Bihar must resist. It must lead with its own voice. To those in the Bihari diaspora, this is not just a call to return — it is a call to rebuild. You have built the world. Now help build Bihar.



Start a millet chocolate factory in Madhubani. Launch a biotech seed incubator in Nalanda. Fund a clean-tech PACS-led cluster in Bhojpur.Your money, mind, and mission can make Bihar a Singapore Plus — because here, you will not be tolerated. You will be celebrated. And to global value-chain leaders watching India: Come to Bihar — not merely to invest, but to co-create.Come for scale, for speed, for soil, for spirit. Partner with cooperatives, and you will find trust, resilience, and community loyalty like nowhere else. This is not CSR. This is ROI with soul.And finally, when this new story of Bihar is told, it will not be written in spreadsheets. It will be written in songs, in sweat, in poetry. Because Bihar is not just a land. It is a force. It is the voice of Ramdhari Singh Dinkar echoing across centuries, reminding us: "Sinhasan khali karo, ke janata aati hai." (Vacate the throne, for the people are coming.)Today, the people are not just coming — they are rising, organising, and building cooperatives. Today, the Ganga is not just flowing — she is carrying our dreams to the world. Today, Bihar is not begging for a future — it is preparing to become one.


# Nature's fury and man's folly: Lessons from the Himalayan deluge

'Natures beauty is an art of God' and very well elucidated in Bhagwat Gita which teaches us to respect the laws of nature and maintain balance with nature and the human spirit. The recurrent furry of flash floods and devastating damages of live and property are heart wrenching caused by the cloud bursts, and melting of Glaciers and other atmospheric disturbances caused by climate change and unchecked assault on the geography in Uttarakhand, Himachal Pradesh and Jammu during 2025 Monsoon is a stern warning to people at large and ruling elite in particular to behave and not to fiddle with nature's beauty as even the climatic fall outs are the result of the rampant misuse and over exploitation of resources, neglect of science and are disturbing the balance of nature. This year the three Himalayan states have received much more than the normal rainfall since June 2025. There is now a significant surge in the western disturbances during monsoon, which are typically noticed in winters and spring. The hills like Dharali, Harsil, Tharali, Sayana chatti, Mandi, Kullu, Kangra, Shimla, and Solan Kistwar and several other places are witnessing extreme weather events — cloudbursts, flash floods, landslides, and mudslides — has claimed hundreds of lives, displaced communities, and caused extensive damage to infrastructure, highlighting the escalating impact of climate change on this ecologically fragile region. Scientists link this anomaly to Arctic and West Asian warming, which has shifted the subtropical westerly jet stream northward, intensifying rainfall in the Himalayas. Since the onset of the monsoon season in June 2025, the Himalayas have been faced relentless rains, with rainfall in Uttarakhand reported at 421 per cent above average. Himachal Pradesh alone recorded 276 deaths, 336 injuries, and 37 people missing by mid-August, with damages estimated at `739 crore within just 20 days. Across the region, at least 280 deaths have been reported due to flash floods in India and Pakistan, with Uttarakhand and Himachal Pradesh accounting for over 130 fatalities combined and still many people are missing. The deluge buried homes, hotels, shops, and roads under tons of mud and debris, killing at least four people and leaving over 100 missing. Rescue operations, involving the Indian Army, National Disaster Response Force (NDRF), and State Disaster Response Force (SDRF), evacuated more than 150 people and rescued several survivors. If we see the development patterns and tourist inflow in Uttarakhand and other hill stations the development is assuming the status of scams and rackets by those outside forces who eye to become riches by exploiting the fragile ecology with the help of local politician's, bureaucracy and gullible locals.As far as causes are concern it is well known that Climate change has amplified the monsoon's intensity, with warmer air holding more moisture (up to 7 per cent more per 1 degree Celcius rise). The warming of the Indian Ocean and Arabian Sea has increased atmospheric moisture, leading to sudden and intense downpours. Glacier retreat and permafrost thaw have further destabilised mountain slopes, exacerbating landslides and flash floods. The situation is further compounded by lopsided unplanned developmentand degradation of natural forests and environment. Further, Unregulated urbanisation, deforestation, and ill-conceived (ill-con-



ceived because development must be there but it has to be environmentally sustainable) infrastructure projects like, hydroelectric dams and four lane highways, improper slope cutting and rampant building constructions on vulnerable slopes without geological consultation and resulted choking of drainages have worsened the region's vulnerability.As stated above the developmental strategy and unsustainable tourism need to be tackled on war footing. The floating population in Uttarakhand for more than 6 to 9 months in a year is almost 4 to 5 times of it's a little over one crore population thus stretching its resources and editing its geography as a result of poor monitoring. To avoid being taken by surprise it is essential to have real-time weather surveillance in the Himalayas. Experts emphasise the need for impact-based early warning systems and micro-weather stations to mitigate losses. The government system has been negligent and overlooking the threat of disasters knowing fully well how the science and monitoring based action can minimise the damages. The government must deploy Doppler radars, micro-weather stations, and real-time satellite monitoring to improve forecasting at least during monsoon months. The states must prepare an ecology and geology based zonal development plans with the help of experts and shift people from vulnerable slopes and ensure that no natural flow of water/ tributaries/sub-surface water channels is obstructed and drainages are maintained throughout the year almost in all areas. Forest management and particularly afforestation programmes must be fine-tuned to ensure slope stabilisation through planting of shrubs before tree planting, recharge of aquifers and reduction in runoff. One of the very important factors is to build community resilience through establishment of block level disaster rescue centres and frequent and regular drills by locals. The other important factor is to nominate a nodal officer for each block to oversee the weather pattern and prepare before hand for any eventuality.Let us remember, in Indian culture, the Himalayas are revered as the abode of gods, and rivers like the Ganges are divine. The reckless exploitation of this fragile ecosystem betrays the principle of non-violence and respect for nature embedded in Indian traditions. The disaster asks us all — how can India balance its spiritual reverence for the Himalayas with the demands of modern development and sooner the government instruments and local social and political leaders realise the better it would be otherwise the fury will keep repeating with increased intensity. Union Environment Ministry must take action and fix responsibility and accountability for this repeated assault on Environment by a combined forces of nature's retribution through climate change and man's greed. There are ways to ensure compliance on this aspect.

# JanaSena to expand to national politics?



It is already on that Janasena president, Pawan Kalyan had a remarkable campaign in the recent election where his party 100% of the MLA and MP seats that he had contested. It appears that this has ignited a new fire in Kalyan, as he has set his focus on national politics.The same is to be understood from the latest speech from Pawan Kalyan as he revealed about his national politics plans. The speech reflects Pawan Kalyan, deputy chief minister of Andhra Pradesh and Janasena Party leader, encouraging supporters in Telangana, Maharashtra, Karnataka, Tamil Nadu, and Odisha to fight for the party's expansion.This call aligns with Janasena's centrist ideology and its history of strategic alliances, such as supporting the TDP-BJP victory in 2014, suggesting a calculated push to transition from a regional to a national party.The 'Senatho Senani' event in Visakhapatnam, starting August 28, 2025, underscores this ambition, drawing on Kalyan's personal influence as a popular actor and philanthropist.But at the end of the day, having a strong result in other Indian states, including Maharashtra and Karnataka, apart from Andhra Pradesh is going to be a very tough ask. It has to be seen if Pawan Kalyan really make it happen on this front.

# I'm Still Running Party With Cinema Funds: DCM Kalyan



The deputy chief minister of Andhra Pradesh, Pawan Kalyan repeatedly emphasises on the fact that he is running his Janasena party entirely on the funds that he is generating from acting in films.Now that he is the deputy chief minister of Andhra Pradesh, it is interesting not to note that Kalyan is still saying he is running his party activities with the money he is getting from films.in his latest interaction with his party, leaders and public representatives, here is what Kalyan had to say about the financial resources of his party and the way in which it is operating.Even if I run the party with the money I earned by working hard and making movies, they will file cases against me. I don't have cement factories, no media organizations, no intention of earning through corruption; I have to run the party only with what I earned from making movies, Kalyan said.I have to provide the party with ideological strength, financial strength, and fighting strength by being at the forefront. We established the party by fighting for three months, and with that fighting spirit, youth and women came forward, Kalyan concluded.Kalyan had been repeatedly, making it clear that he does not intend to make any sort of money from corruption and government power, and that is to be understood from the fact that he is saying he is still running JanaSena with hard earned money.

# After 18 Yrs, Sreeshanth's Wife Reacts On Big Controversy!




One of the most infamous incidents in the IPL happened while Harbhajan Singh slapped Sreeshanth in a heated exchange after the game. Nearly 18 years after the incident, Sreeshanth'd wife reacted on this matter after it was dug up by Micheal Clark and Lalit Modi.After Modi revealed that Sreeshanth was indeed slapped by Singh and he had to intervene in the same and ban Singh for 18 games, the controversy is back on track now.In this context, Sreeshanth's wife Bhuvaneshwari has reacted and she had a very emotional appeal on the same as she faulted the concerned men for the outrageous comments on a forgotten topic.You people are not even human to drag up something from 2008 just for your own cheap publicity and views. Both Sreeshanth and Harbhajan have long moved on, they are fathers now with school-going children, and yet you try to throw them back into an old wound. Absolutely disgusting, heartless, and inhuman."She further added that there is no need to bring back the controversy at this point in time and faulted the concerned men for the same."Sreeshanth has rebuilt his life with dignity and grace after every hardship he faced. As his wife, and as the mother of his children, it is deeply painful for our family to see this resurface after 18 long years.Families are being forced to relive trauma that was buried decades ago only so you can chase views. This doesn't just hurt the players, it scars their innocent children who now have to face questions and shame for no fault of theirs.You should be sued for doing something so cheap and inhumane. Sreesanth is a man of strength and character, and no video can take that dignity away from him. Fear God before you hurt families and innocent children for your own gain." She concluded.

# Australia protesting against Indians: What's Next?



It is already known that the Indian population had been heavily settling down in global countries like United States, Australia, and United Kingdom. In this context, there is a strong anti-immigration protest that is happening in Australia and there is significant reference to India in the same.-The "March for Australia" protest, scheduled for August 31, 2025, across multiple cities, reflects growing anti-immigration sentiment, with flyers highlighting a 54.6% university degree rate among Indian Australians (2016 census data).There is an argument that recent Indian migration outpacing historical Greek and Italian inflows threatens cultural identity, a claim unsupported by peer-reviewed studies like those from the Australian Bureau of Statistics showing no significant cultural displacement.Historical data reveals Australia's immigration policy shifted dramatically after the 1970s White Australia policy ended, with Indian migration rising from 2,200 in 1921 to over 660,000 by 2021 (Australian Bureau of Statistics).However, the protest's focus on Indians may be amplified by neo-Nazi affiliations, as noted by ABC News, linking organizers to white nationalist groups like the Australia First Party.It appears that Australia is going to take a strong stand against Indian immigration as they are not placed with what is happening and this could not end well for the Indian community.

# Donald Trump Dead Trend? What's His Official Word




The President of United States, Donald Trump is one of the most dynamic politicians in the globe and thief often faces peculiar situations that require a lot of political etiquette. In this context, something strange happened recently, as there was a social media trend that said Trump is dead.His reaction to this viral social media trend, the President of the United States Trump had his trademark response, and here is what he had to say about the same.U.S. President Donald Trump recently shut down viral rumors claiming that he had passed away. The hashtag #TrumpIs Dead suddenly began trending on social media after the White House released an empty daily schedule, leading many to question his health.To clear the air, Trump took to his own platform, Truth Social, where he posted that he is "healthier than ever" and even shared a picture of himself playing golf.However, some critics argued that the golf photo looked edited. Supporters quickly defended him. Conservative commentator DC Draino pointed out what he called a clear double standard, saying the media often ignores President Biden's frequent breaks while exaggerating any absence from Trump.Adding to the debate, Vice President J.D. Vance praised Trump's energy levels, noting that at 79 years old, he still works harder than most. Vance said Trump is often the first to start calls in the morning and the last to end them at night.While admitting that unexpected health issues can affect anyone, Vance expressed full confidence that Trump would finish his term strongly.

**Wild Rumors On Trump Health: Heres Clarity!**

Social media is a strange place with a lot of scope for negative narratives and false propaganda. The same is to be observed in the case of United States president to Donald Trump as there have been several social media post that Trump had passed away.These are obviously unfounded speculations that came to circulation immediately, while there is no truth in the same. It was later established that these speculations were put in motion by certain political forces, and they have no logical backing.Leading publication in the United States has stated that Trump is extremely unwell, and this lead to speculation that he had sadly passed away. There were several posts on this topic, and there was a lot of panic happening about the current situation of the United States president.However, shortly, after this speculation went viral, social media, a senior official says Trump is perfectly fine and will go out to play golf today, according to Axios report, amid widespread but baseless social media speculation about his health.It turned out that this was nothing, but a false alarm created to set off an alarm about the prevailing medical condition of Trump and create a panic situation for the same. This was quickly debunked by the concerned authorities, and it is being reported that Trump is perfectly fine and healthy, and there is nothing to be worried about.







# క్వార్టర్స్ చేరిన అల్కరాజ్, జకోవిచ్, సబలెంకా!



ప్రతిష్ఠాత్మక గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీ యూఎస్ ఓపెన్ 2025లో టాప్ సీడ్ ఆటగాళ్లు కార్లోస్ అల్కరాజ్, నోవాక్ జకోవిచ్, టేలర్ ఫ్రిట్జ్, అరీనా సబలెంకా, జెస్సికా పెగులా క్వార్టర్ ఫైనల్ చేరారు. జర్మనీ స్టార్, మూడో సీడ్ అలెగ్జాండర్ జ్వెరెవ్‌కు మాత్రం బిగ్ షాక్ తగిలింది. ఆదివారం జరిగిన పురుషుల సింగిల్స్ మూడో రౌండ్ మ్యాచ్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్ 6-4, 6-7(7/9), 4-6, 4-6 తేడాతో 25వ సీడ్ ప్లేయర్ ఫెలిక్స్ అలియాసిమ్(కెనడా) చేతిలో ఓటమిపాలయ్యాడు.తొలి సెట్ గెలిచి శుభారంభం చేసిన జ్వెరెవ్ ఆ తర్వాత తడబడ్డాడు. అనవసర తప్పిదాలతో ప్రత్యర్థికి పుంజుకునే అవకాశం కల్పించాడు. దాంతో వరుసగా మూడు సెట్లు నెగ్గిన అలియాసిమ్.. జ్వెరెవ్‌పై సంచలన విజయాన్నందుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అలియాసిమ్ 10 ఏస్‌లతో పాటు 50 విన్నర్లు కొట్టాడు.మరో మ్యాచ్‌లో 7వ సీడ్, సెర్బియా దిగ్గజం నోవాక్ జకోవిచ్ 6-3, 6-3, 6-2 తేడాతో జర్మనీకి చెందిన క్వాలిఫైయర్ జెన్-లెనార్డ్ స్ట్రఫ్‌పై సునాయస విజయాన్నందుకున్నాడు. గంట 50 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో జకోవిచ్ పూర్తి ఆధిపత్యం చెలాయించాడు. సర్వీస్‌లను సులభంగా గెలుచుకుంటూ ముందుకు సాగాడు.జకోవిచ్ ముఖ్యంగా తన రిటర్న్ గేమ్ మీద ఫోకస్ పెట్టాడు. స్ట్రఫ్ సర్వీస్‌ను చాలాసార్లు బ్రేక్ చేసిన జకోవిచ్.. స్ట్రఫ్‌ను ఏ దశలోనూ కోలుకోనివ్వలేదు. ఇక స్ట్రఫ్ పవర్‌ఫుల్ ఫోర్‌హ్యాండ్, సర్వీస్‌తో జకోవిచ్‌ను ఇబ్బంది పెట్టడానికి ప్రయత్నించినా.. జకోవిచ్ తన డిఫెన్స్, వ్యూహాత్మక షాట్‌లతో వాటిని తిప్పికొట్టాడు. ఈ మ్యాచ్‌లో జకోవిచ్ 6 ఏస్‌లు, 32 విన్నర్లు కొట్టగా.. 2 డబుల్ ఫాల్ట్స్, 15 అనవసర తప్పిదాలు చేశాడు. మరోవైపు స్ట్రఫ్ 10 ఏస్‌లతో పాటు 28 విన్నర్లు కొట్టాడు. 4 డబుల్ ఫాల్ట్స్, 35 అనవసరం తప్పిదాలు చేశాడు.స్పెయిన్ స్టార్, రెండో సీడ్ కార్లోస్ అల్కరాజ్ 7-6 (3), 6-3, 6-4 తేడాతో ఫ్రెంచ్ ప్లేయర్ ఆర్థర్ రిండర్‌క్నెచ్‌పై విజయం సాధించాడు. 2 గంటల 15 నిమిషాల పాటు సాగిన ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ మెరుగైన ప్రదర్శన చేశాడు. తొలి సెట్‌లో కొద్దిగా పోటీ ఎదురైనప్పటికీ టై-బ్రేక్‌లో ఆ సెట్‌ను సొంతం చేసుకున్నాడు. పవర్‌ఫుల్ ఫోర్ హ్యాండ్ షాట్స్‌తో పాటు వేగవంతమైన కదలికలతో ప్రత్యర్థిని నిలవరించాడు. చాలా సునాయసంగా రెండో, మూడో సెట్‌లను గెలుచుకొని మ్యాచ్‌ను సొంతం చేసుకున్నాడు. ఈ మ్యాచ్‌లో అల్కరాజ్ 7 ఏస్‌లు, 41 విన్నర్లు కొట్టాడు. 4 డబుల్ ఫాల్ట్స్‌తో పాటు 24 అనవసర తప్పిదాలు చేశాడు. మరో మ్యాచ్‌లో టెలర్ ఫ్రిట్జ్ (4వ సీడ్) 6-4, 6-3, 6-3 తేడాతో టామ్స్ మాచక్‌పై విజయం సాధించి క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్హత సాధించాడు.మహిళల సింగిల్స్‌లో టాప్ సీడ్ అరీనా సబలెంకా 6-1, 6-4 తేడాతో క్రిస్టినా బుక్సాపై విజయం సాధించి క్వార్టర్‌ఫైనల్స్‌కు చేరుకుంది. మరో మ్యాచ్‌లో నాలుగో సీడ్ జెస్సికా పెగులా 6-1, 6-2 తేడాతో అన్ లీపై గెలిచి క్వార్టర్‌ఫైనల్స్‌కు దూసుకెళ్లింది.

# కోహ్లీ-ఏబీడీ కలిస్తే బౌలర్లకు దబిడిదిబిడే!

క్రికెట్ ప్రపంచంలోనే అత్యంత విధ్వంసకరమైన జోడీల గురించి చెప్పాలంటే.. ఆర్సీబీ ప్లేయర్లు ఏబీ డివిలియర్స్, విరాట్ కోహ్లీ జోడీ గుర్తుకు వస్తుంది. 'మిస్టర్ 360'గా అభిమానుల మనసుల్లో నిలిచిపోయిన ఏబీడీ, 'కింగ్ కోహ్లీ'గా అభిమానుల గుండెల్లో కొలువై ఉన్న విరాట్.. క్రీజులో కలిస్తే బౌలర్లకు చుక్కలు కనిపించేవి. తమ 11 సీజన్ల అనుబంధంలో వారిద్దరూ క్రీజులో చూపిన మాయాజాలం మర్చిపోలేనిది. ఇటీవల ఏబీ డివిలియర్స్ ఒక పాడ్‌కాస్ట్‌లో విరాట్ కోహ్లీతో కలిసి బ్యాటింగ్ చేసిన తన అనుభవాలను పంచుకుంటూ ఆ బంధం గురించి ఎన్నో ఆసక్తికర విషయాలు వెల్లడించారు.విరాట్ కోహ్లీ, ఏబీ డివిలియర్స్ కలిసి ఐపీఎల్‌లో 500 పరుగుల భాగస్వామ్యాలు, రెండు అసాధారణమైన 200 పరుగుల భాగస్వామ్యాలు నెలకొల్పారు. ఈ అసాధారణమైన ఘనత ప్రపంచంలో మరే జంటకూ సాధ్యం కాలేదు. ఇందులో అత్యంత కీలకమైనది 2016లో గుజరాత్ లయన్స్‌పై చేసిన భాగస్వామ్యం. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియంలో జరిగిన ఆ మ్యాచ్‌లో వీరిద్దరూ కలిసి రెండో వికెట్‌కు ఏకంగా 229 పరుగులు జోడించారు. ఈ అద్భుతమైన ప్రదర్శనలో ఇద్దరూ సెంచరీలు సాధించడం విశేషం. వారి బ్యాటింగ్ చూస్తున్న ప్రేక్షకులు బౌలర్లను దాడి చేసి పడగొట్టే మిలిటరీ సైనికుల్లా వారు కనిపించారని వ్యాఖ్యాతలు కూడా అభివర్ణించారు. ఆ స్కోరు ఇప్పటికీ ఐపీఎల్ చరిత్రలో అత్యధిక భాగస్వామ్యంగా నిలిచి ఉంది. అంతకు ఒక సంవత్సరం ముందు.. అంటే 2015లో ముంబై ఇండియన్స్ తో జరిగిన మ్యాచ్‌లో వారు 215 పరుగుల అజేయ భాగస్వామ్యం నెలకొల్పారు. వాంఖడే స్టేడియం హోరెత్తుతుండగా.. వీరి బ్యాటింగ్ విధ్వంసానికి బౌలర్లు నిస్సహాయంగా తలవంచారు."మేమిద్దరం ఒకే రకమైన ఆటతీరును కలిగి ఉన్నాం" అని ఏబీ డివిలియర్స్ చెప్పారు. క్రీజులో వీరి చురుకుదనం, పరుగుల కోసం వారి ప్రయత్నం ప్రత్యేకంగా కనిపిస్తాయి. కేవలం బౌండరీలు కొట్టడంపైనే కాకుండా.. సింగిల్స్, డబుల్స్ వేగంగా తీయడం ద్వారా బౌలర్లపై నిరంతరం ఒత్తిడి పెడతారు. "బౌలర్ల వ్యూహాలను ముందుగానే పసిగట్టి, వారిపై దాడి చేయడానికి ప్రయత్నిస్తాం" అని ఆయన పేర్కొన్నారు. ఈ మైండ్ సెట్ వల్లనే వారు బౌలర్లను మానసికంగా కూడా దెబ్బతీసేవారు. ఈ పాడ్‌కాస్ట్‌లో వ్యాఖ్యాత వీరిద్దరినీ ఫుట్‌బాల్ దిగ్గజాలు క్రిస్టియానో??రొనాల్డో, లియోనెల్ మెస్సీలతో పోల్చగా.. ఇంగ్లాండ్ లెగ్ స్పిన్నర్ ఆదిల్ రషీద్ వీరిని మిక్స్‌డ్ మార్షల్ ఆర్ట్స్ (%వీహీూ%) లెజెండ్స్ ఖబీబ్ నూర్మగోమెడోవ్, కోనార్ మెక్‌గ్రెగర్‌లతో పోల్చారు. వీరిద్దరి వ్యక్తిగత ప్రతిభ, క్రీజులో వారి దూకుడు కలగలిసి ప్రదర్శించే విధ్వంసం ఈ పోలికలకు కారణం."కోహ్లీతో నేను బ్యాటింగ్ చేయడాన్ని చాలా ఇష్టపడతాను. అతను కూడా నా లాగే చాలా పోటీతత్వం కలవాడు. బౌలర్లను అటాక్ చేయడం మా ఇద్దరికీ చాలా ఇష్టం" అని ఏబీ డివిలియర్స్ చెప్పారు. "పెద్ద ఎత్తున ఉన్న ప్రేక్షకుల ముందు అతనితో ఆ అనుభూతిని పొందడం

# దివి థైస్ షోతో గుండె జారి గల్లంతు



తెలుగు బిగ్ బాస్ సీజన్ 4 లో ఒక కంటెస్టెంట్‌గా ఎంట్రీ ఇచ్చి తక్కువ సమయంలోనే అందరి దృష్టిని ఆకర్షించిన ముద్దుగుమ్మ దివి. ఈమె బిగ్‌బాస్ లో 49 రోజులు మాత్రమే ఉంది. అయినా కూడా మంచి గుర్తింపు దక్కించుకుంది. సాధారణంగా బిగ్‌బాస్ వల్ల పెద్దగా ఉపయోగం ఉండదు, ఆ షో లో పాల్గొన్న వారు షో పూర్తయిన తర్వాత కనీసం కనిపించడం లేదు అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు. కానీ దివి విషయంలో మాత్రం అలా కాదు, ప్రస్తుతం దివి ఈ రేంజ్‌లో గుర్తింపు దక్కించుకుని, హీరోయిన్స్ రేంజ్ లో సోషల్ మీడియా ఫాలోయింగ్ దక్కించుకుంది అంటే అది ఖచ్చితంగా బిగ్ బాస్ వల్లే అనడంలో ఎలాంటి సందేహం లేదు. అందుకే ఇప్పటికీ దివిని బిగ్ బాస్ ఫేం దివిగానే అంతా పిలుస్తూ ఉంటారు. బిగ్‌బాస్‌తో వచ్చిన క్రేజ్ కారణంగా ఇండస్ట్రీలో నిలిచింది.బిగ్‌బాస్‌తో వచ్చిన పాపులారిటీతో సోషల్ మీడియాలో ఈ అమ్మడి యొక్క ఫాలోయింగ్ అమాంతం పెరిగింది. అంతే కాకుండా మెగాస్టార్ చిరంజీవి ప్రత్యేకంగా దివి గురించి మాట్లాడటంతో ఆమెకు మరింత రీచ్ దక్కింది. అంతే కాకుండా తన సినిమాలో ఒక పాత్రను దివి కోసం ఇప్పిస్తాను అని కూడా చెప్పుకొచ్చాడు. దాంతో బిగ్‌బాస్ సీజన్ 4 వచ్చి ఇన్నాళ్లు అయినా కూడా దివి గురించి మాట్లాడుకుంటూనే ఉన్నాం. పలు సినిమాల్లో నటించడంతో పాటు, వెబ్ సిరీస్‌ల్లోనూ నటించడం ద్వారా దివి నటిగా తనను తాను నిరూపించుకునే ప్రయత్నం చేసింది. ఆకట్టుకునే అందంతో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం. అందుకే ఈమెకు సోషల్ మీడియాలో హీరోయిన్స్ రేంజ్ ఫాలోయింగ్ దక్కింది, అంతే కాకుండా ఈమె ఏ ఫోటోలు షేర్ చేసినా గంటల్లో వేలల్లో లైక్స్ రావడం మనం చూస్తూనే ఉంటాం.13 లక్షలకు పైగా ఇన్‌స్టాగ్రామ్ ఫాలోవర్స్‌ను కలిగి ఉన్న దివి రెగ్యులర్‌గా స్కిన్ షో ఫోటోలు, వీడియోలను షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా ఒక పొడవాటి షర్ట్ ధరించి థైస్ అందాలను చూపిస్తూ దివి కవ్వింపులకు పాల్పడింది. ఈ స్థాయిలో అందాల ఆరబోత ఎంతో మంది హీరోయిన్స్ చేస్తూనే ఉంటారు. కానీ దివి షో చాలా స్పెషల్ అంటూ నెటిజన్స్ ముఖ్యంగా దివిని అభిమానించే వారు అంటున్నారు. ఇలాంటి అందమైన దివికి కాకుండా పిచ్చి పిచ్చిగా ఉండే వారికి ఎలా హీరోయిన్ ఆఫర్లు వస్తాయని అంతా కూడా అసహనం వ్యక్తం చేస్తున్నారు. తెలుగు అమ్మాయి కావడం వల్లే పాపం దివికి ఇండస్ట్రీలో ఆఫర్లు రావడం లేదు అంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. దివి థైస్ షో కి గుండె జారి గల్లంతవుతోంది అంటూ చాలా మంది కామెంట్స్ చేస్తున్నారు.హైదరాబాద్‌లో జన్మించిన దివి నారాయణమ్మ ఇంజనీరింగ్ కాలేజ్ నుంచి ఎంబీఏ పూర్తి చేసింది. 2017లో మోడలింగ్ మొదలు పెట్టింది. సినిమా ఇండస్ట్రీలో అడుగు పెట్టేందుకు మోడలింగ్ ఒక మంచి అవకాశం అని ఆమె భావించింది. అందుకే ఆ దిశగా అడుగులు వేసిందని తెలుస్తోంది. మహేష్ బాబు మహర్షి సినిమాలో చిన్న పాత్రలో నటించింది. కానీ ఆ సమయంలో దివిని పెద్దగా ఎవరూ గుర్తించలేదు. కానీ బిగ్‌బాస్ లో ఎంట్రీ ఇచ్చి కొన్ని రోజుల తర్వాత దివి ఒక్కసారిగా బరస్ట్ కావడంతో అందరి దృష్టిని ఆకర్షించింది. భలే ఉందే అని చాలా మంది దివిని హౌస్‌లో ఉన్న సమయంలోనే తెగ అభిమానించడం, ఆరాధించడం మొదలు పెట్టారు. తెలుగులో కాకుండా ఇతర భాషల్లో దివి హీరోయిన్‌గా ప్రయత్నిస్తే మంచి అవకాశాలు వస్తాయని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# దెయ్యంగా నేషనల్ క్రష్?



థ్రిల్లర్, హార్రర్, కామెడీ హార్రర్ ఈ జానర్లకు ఆడియన్స్‌లో స్పెషల్ క్రేజ్ ఉంటుంది. అందులో హార్రర్ కామెడీకి ఇంకాస్త ఎక్కువ క్రేజ్ ఉంటుంది. అయితే హార్రర్ కామెడీ సినిమాలు, అందులోనూ హిట్ ఫ్రాంచైజ్ అంటే వెంటనే గుర్తొచ్చే పేరు రాఘవ లారెన్స్ కాంచననే. ఓ వైపు కామెడీతో నవ్విస్తూనే మరోవైపు హార్రర్ తో భయపెట్టడం లారెన్స్ స్పెషాలిటీ.మంచి మెసేజ్ తో పాటూ ఆడియన్స్ ను అలరించే రాఘవ లారెన్స్ ఇప్పటికే కాంచన ఫ్రాంచైజ్ లో పలు సినిమాలు చేసి వాటితో మంచి హిట్లు అందుకున్నారు. మునితో మొదలైన ఈ ట్రెండ్ ఇప్పుడు కాంచన4 వరకు వచ్చింది. లారెన్స్ ప్రస్తుతం కాంచన4 షూటింగ్ లో బిజీగా ఉన్నారు. ఆల్రెడీ ఈ సినిమాను అనౌన్స్ చేసి సెట్స్ పైకి తీసుకెళ్లారు లారెన్స్.రాఘవ లారెన్స్ నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న ఈ హార్రర్ కామెడీ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతుండగా ఇందులో పూజా హెగ్డే హీరోయిన్ ప్రధాన పాత్రలో నటిస్తున్నారు. పూజాతో పాటూ బాలీవుడ్ బ్యూటీ నోరా ఫతేహి కూడా కీలక పాత్రలో నటిస్తున్నారు. ఇదిలా ఉంటే కాంచన4 గురించి ఇప్పుడో క్రేజీ న్యూస్ కోలీవుడ్ మీడియాలో తెగ వినిపిస్తోంది.ఈ సినిమాలో నేషనల్ క్రష్ రష్మిక కూడా జాయిన్ అయ్యారని, కాంచన4లో రష్మిక కూడా పూజాతో పాటూ దెయ్యంగా కనిపించనున్నారని అంటున్నారు. ఓ స్పెషల్ క్యారెక్టర్ కోసం లారెన్స్, రష్మికను రంగంలోకి దించారని అంటున్నారు. ఆల్రెడీ దీనిపై డిస్కషన్స్ కూడా జరిగాయని సమాచారం. ఇదే నిజమైతే అటు సౌత్ తో పాటూ ఇటు నార్త్ లో కూడా కాంచన4 పై భారీ అంచనాలు పెరగడం ఖాయం. లారెన్స్ ఈ సినిమా క్యాస్టింగ్ తోనే సినిమాపై హైప్ ను విపరీతంగా పెంచేస్తున్నారు. అయితే ఈ విషయంపై అఫీషియల్ అనౌన్స్‌మెంట్ రావాల్సి ఉంది.వరుస సక్సెస్‌లతో దూసుకెళ్తున్న రష్మిక ప్రస్తుతం బాలీవుడ్ హార్రర్ కామెడీ థ్రిల్లర్ థామాలో నటిస్తున్నారు. ఈ సినిమాలో రష్మిక చాలా విభిన్న పాత్రలో కనిపించనున్నట్టు ఆల్రెడీ రిలీజైన ఫస్ట్ లుక్ ను బట్టి చూస్తుంటే తెలుస్తోంది. థామాతో పాటూ ది గర్ల్‌ఫ్రెండ్, రెయిన్‌బో, మైసా సినిమాలతో రష్మిక బిజీగా ఉండగా, ఇప్పుడు మరో హార్రర్ కామెడీ మూవీ అయిన కాంచన4కు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం విశేషం.

# స్వీటీతో సినిమా చేయడానికి గల కారణమదే!



సౌత్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి తర్వాత మరో సినిమా చేసింది లేదు. ఆ సినిమా హిట్టైనప్పటికీ అనుష్క స్పీడుని మాత్రం పెంచలేదు. చాలా గ్యాప్ తీసుకున్న తర్వాత డైరెక్టర్ క్రిష్ తో కలిసి ఘాటీ అనే యాక్షన్ అడ్వెంచర్ మూవీ చేశారు అనుష్క. కోలీవుడ్ టాలెంటెడ్ యాక్టర్ విక్రమ్ ప్రభు ఈ సినిమాలో ప్రధాన పాత్రలో కనిపించనున్నారు. సెప్టెంబర్ 5న ఘాటీ సినిమా ప్రపంచ వ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానున్న నేపథ్యంలో చిత్ర యూనిట్ ప్రమోషన్స్ లో బిజీగా ఉంది. సినిమా షూటింగ్ ను పూర్తి చేయడమే తన వంతు అన్నట్టు అనుష్క ఎక్కడా ప్రమోషన్స్ లో కనిపించడం లేదు. దీంతో ఘాటీ ప్రమోషన్స్ భారం మొత్తం దర్శక నిర్మాతలపైనే పడింది. ప్రమోషన్స్ లో భాగంగా క్రిష్ ఈ సినిమాకు అనుష్కనే ఎందుకు ఎంచుకున్నారనే విషయాన్ని వెల్లడించారు.ఈస్ట్రన్ ఘాట్స్‌లో ఓ కొండ నీడ మరో కొండపై పడే ప్రాంతంలో శీలావతి అనే అరుదైన గంజాయి పండుతుందని, అదెంతో విలువైందని, అదే ప్రాంతంలో శీలావతి అనే అరుదైన అమ్మాయి కూడా ఉంటుందని, ఒక అమ్మాయి యాంగిల్ నుంచి ఈ కథను చెప్తే అందులో ఉండే ఎమోషన్స్, డెప్త్ అన్నీ సరిగ్గా ఆడియన్స్ కు రీచ్ అవుతాయనిపించిందని, స్టార్ హీరోతో చేస్తే ఎంతటి హైప్ వస్తుందో అనుష్కతో చేసినా అలాంటి హైపే వస్తుందనుకుని అనుష్కతో ఘాటీని చేసినట్టు పేర్కొన్నారు క్రిష్.దాంతో పాటూ ఎప్పట్నుంచో అనుష్కతో ఓ సినిమా చేయాలనుకుంటున్నానని, అది ఇప్పటికి ఘాటీ రూపంలో కుదిరిందని క్రిష్ అన్నారు. ఘాటీలో అనుష్కను ఇంతకు ముందెన్నడూ చూడని విధంగా ఆమె నట విశ్వరూపం చూస్తారని, అది చూసి ఆడియన్స్ పిచ్చోళ్లవడం ఖాయమని, యాక్షన్ సీన్స్ నుంచి ఎమోషనల్ సీన్స్ వరకు ప్రతీ సీన్ లో అనుష్క స్క్రీన్ ప్రెజెన్స్ ప్రేక్షకుల్ని ఆశ్చర్యపరుస్తుందని క్రిష్ చెప్పారు. యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్టైన్మెంట్స్ సంయుక్తంగా నిర్మించిన ఈ సినిమాపై స్వీటీ ఫ్యాన్స్ కు మంచి అంచనాలున్నాయి.

# ఆయన గురించి చెప్పాలంటే ఒక్క మాట సరిపోదు



ప్రస్తుతం సినీ ఇండస్ట్రీలో కన్నడ భామల హవా బాగా పెరిగిపోతుంది. రష్మిక మందన్నా ఇండియన్ బాక్సాఫీస్ ను షేక్ చేస్తుంటే మరికొందరు కన్నడ భామలు పలు సినిమాల్లో నటించి తమదైన గుర్తింపు తెచ్చుకున్నారు. సప్త సాగరాలు దాటి ఫ్రాంచైజ్ సినిమాలతో అందరినీ ఎంతో ఆకట్టుకున్న రుక్మిణి వసంత్ ఇప్పుడు ఫుల్ ఫామ్ లో ఉన్నారు.అప్పుడో ఇప్పుడో ఎప్పుడో సినిమాతో తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన రుక్మిణి ఆ సినిమాతో డిజాస్టర్ ను అందుకున్నారు. ఇప్పుడు శివ కార్తికేయన్ హీరోగా మదరాసి అనే సినిమాలో నటించిన రుక్మిణి త్వరలోనే ఆ సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. సెప్టెంబర్ 5న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుండగా తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ప్రీ రిలీజ్ ఈవెంట్ ను మేకర్స్ ఘనంగా నిర్వహించారు.ఈ ఈవెంట్ లో మదరాసి నిర్మాత ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ మదరాసి సినిమా కోసం రుక్మిణిని తీసుకునే టైమ్ కు ఆమె చేతిలో పెద్ద సినిమాలేమీ లేవని, ఈ మూవీ తర్వాత ఎన్టీఆర్ సినిమాలో ఛాన్స్ తో పాటూ యష్ టాక్సిక్ లో ఛాన్స్ అందుకుందని డ్రాగన్ లో రుక్మిణి హీరోయిన్ అనే విషయాన్ని అఫీషియల్ చేసేశారు. ముందునుంచి ఎన్టీఆర్‌నీల్ సినిమాలో రుక్మిణినే హీరోయిన్ అంటున్నారు కానీ ఇప్పటివరకు మేకర్స్ నుంచి దానిపై ఎలాంటి కన్ఫర్మేషన్ రాలేదు.ఇక పోతే అదే ఈవెంట్ లో యాంకర్ సుమ, రుక్మిణిని ఒక్కొక్కరి గురించి ఒక్కో పదంలో చెప్పాలంటే ఏమని చెప్తారని అడగ్గా, హీరో శివ కార్తికేయన్ ఎక్స్‌ట్రాఆర్డినరీ అని, డైరెక్టర్ మురుగదాస్ ఎనర్జిటిక్ అని, నిర్మాత ఎన్వీ ప్రసాద్ సపోర్టివ్ అని, అనిరుధ్ ఎక్స్‌ప్లోజివ్, మల్టీటాలెంటెడ్ ఇంకా చాలా వర్డ్స్ ఉన్నాయన్నారు రుక్మిణి. మరి ఎన్టీఆర్ గురించి అని అడిగితే ఆయన గురించి చెప్పడానికి ఒక్క పదం సరిపోదని, ఒక డిక్షనరీ ఇస్తానని రుక్మిణి చెప్పడంతో ఆ వీడియో ప్రస్తుతం నెట్టింట తెగ వైరల్ అవుతుంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM